ANDHRA JYOTI, Vijayawada. Regd. No H. 543

ఉదయం

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 231 | విజయవాడ, ఫిబ్రవరి 22, 1968 గురువారం | 5 పేజీలు 12 పైసలు

12104/

**చందా రేట్లు**

| | పేపెంట్ ద్వారా రు. న.పై. | పోస్టుద్వారా రు. న.పై |
|---|---|---|
| ఒక మాసానికి | 3.75 | 4.25 |
| మూడు మాసాలకు | 11.25 | 12.75 |
| ఆరు మాసాలకు | 22.50 | 25.50 |
| సంవత్సరానికి | 45.00 | 50.00 |

వర్తమానలేఖనం మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

**గాలి నుంచి మంచినీరు**

వాషింగన్, ఫిబ్రవరి 21—గాలి నుంచి మంచి నీటిని తయారుచేయగల పద్ధతిని ఇద్దరు అమెరికన్ శాస్త్రజ్ఞులు రూపొందించారు. మంచినీటి కొరతగల ప్రాంతాలలో గాలిలోని తేమనుంచి నీటినిపిండవచ్చు. చల్లని సముద్రజలాన్ని తీరానవుండే ఒక కండెన్సర్ లోకి పంపుచేయ లి ఈ కండెన్సర్ పైగా వీచే వేడి గాడ్పులను ఇది చల్లబరుస్తుంది. దీని నుంచి మంచి నీటిని తీయవచ్చు.

# యు.పి. సంయుక్తదళ్ నాయకుడుగా ఆర్.సి. విశాల్ ఎన్నిక

## నాయకత్వం తిరిగి స్వీకరించాలన్న సూచనకు శ్రీ చరణ్‌సింగ్ తిరస్కృతి

### లోకంతీరు

"ఏ స్నేహితుడు వచ్చినా రిసీవ్ చేసుకోవాలంటూ స్టేషన్‌కి బుడ బుడా పరిగెత్తే వారు ఫాట్ ఫారం టిక్కెట్టు 20 పైసలు చేస్తారట. ఇక మంచీ బైటే నుంచుని రిసీవ్ చేసుకోండి."

## కొత్త నాయకుని తాము ఆమోదించబోమని స్వతంత్ర, బి.కె.డి., రిపబ్లికన్ ప్రతినిధుల ప్రకటన

లక్నో ఫిబ్రవరి 21— సంయుక్తవిధాయక్ దళ్ సర్వసభ్య సమావేశం నేడు శ్రీ ఆర్. సి విశాల్‌ను నాయకుడుగా ఎన్నుకొన్నది.

ఎన్. వి. ధి. నాయకత్వం స్వీకరించడానికి శ్రీ చరణ్ సింగ్ తిరస్కరించడంతో నూతన నాయకుని ఎన్నిక జరిగింది.

అయితే విశాల్ నాయకత్వం తమకు సమ్మతం కాదని స్వతంత్ర, రిపబ్లికన్, భారతీయ క్రాంతిదళ్ ప్రతినిధులు నేడు ప్రకటించారు.

### శ్రీ చరణ్‌సింగ్ ప్రకటన

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి చరణ్ సింగ్ నేడొక ప్రకటనచేస్తూ సంయుక్త విధాయక్ దళ్ నాయకత్వం స్వీకరించ వలసిందని ఏకగ్రీవంగా తీర్మానించి నప్పటికి అట్టి బాధ్యతను తిరిగి తీసుకొనడానికి తాను సమ్మతించడంలేదని స్పష్టపరచారు.

సంయుక్త విధాయక్ దళ్ నేడు రెండవ సర్వసభ్య సమావేశంలో శ్రీ విశాల్‌ను నాయకుడుగా ఎన్నుకొన్నది.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ఇండిపెండెంట్ గ్రూప్ నాయకుడు శ్రీ హరిశ్ చంద్ర. ధాయక్ దళ్‌లో ఎన్. ఎన్. పి. మిగతా మిగిలిన పార్టీల నాయకులు నేటి ఉదయం శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకొన్నారు.

నుదీర్ఘమైన చర్చలు జరిగినతర్వాత నాయకుడుగా కొనసాగడానికి ఆయన అంగీకరించారు.

సంయుక్త విధాయక్ దళ్ సర్వ సభ్య సమావేశం నేటి ఉదయం ప్రారంభమైన వెంటనే ముఖ్యమంత్రి అంగీకారాన్ని తెలియచేశారు. ఆ తర్వాత శ్రీ చరణ్ సింగ్‌కు తిరిగి నాయకుడుగా ఎన్నుకొన్నారు.

ఈ విధ్యాయాన్ని రాష్ట్రగవర్నరు డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డికి తెలియ చేస్తారు.

ప్రభుత్వంలో తిరిగి చేరవలసిందిగా ఎన్. ఎన్. పి. మితవాద కమ్యూనిస్టులను ఒప్పించడానికి కృషి జరుగుతున్నట్టు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ శ్రీరామ్‌సింగ్ (భారతీయ క్రాంతిదళ్) విలేకరులతో చెప్పారు

"పిద్దా బాలపై పర్యవాదాన్ని రాజీకి వచ్చిన కాలపరిమితి పూర్తి అయిన"దని ప్రక

(మిగతా 3 వ పేజీలో)

## కోయంబత్తూరు విద్యార్థులచే జాతీయ పతాకం దగ్ధం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 21— శీ ద్రప్రభుత్వ భాషా విధానంపట్ల విరసగా వాలుగు కాలేజీలకు చెందిన నలుగురు విద్యార్థులు నేడు చిదంబరం పిళ్ళై పార్కులో జాతీయ పతాకాన్ని తగలబెట్టారు. ఈ నలుగురు విద్యార్థులు రామకృష్ణ మిషన్ విద్యాలయం, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ వ్యవసాయ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్‌లకు చెందినవారు.

కేంద్ర ప్రభుత్వ భాషా విధానంపట్ల అసమ్మతి సూచకంగా తాము పాల్గొంటిన ఉద్యమం మూడవ రోజున విద్యార్థులు ఈ దర్యాప్తు గైకొన్నారు.

ఈ నలుగురు విద్యార్థులు టాక్సీలో పార్కుకు వచ్చారు. హిందీ వ్యతిరేక నినాదాలు చేసిన ఏమ్మెల్ పెట్రోలతో ముంచిన వాలుగు జాతీయ పతాకాలకు నిప్పు అంటించారు. అంతకు ముందుగా రెండు వేలమంది విద్యార్థులు పార్కులో సమావేశమై పెద్దమొత్తం హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు. జాతీయ పతాకాలు దగ్ధంచేసే సమయంలో పార్కు వద్ద పోలీసులు లేకపోయారు.

తరువాత విద్యార్థులు ఊరేగింపుగా, ఒక స్థానిక దినపత్రిక కార్యాలయం వద్దకు వెళ్ళి తమ కార్యక్రమాలను పరిచయంచేసిన వార్తలను మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించవలెనని ఆ పత్రిక ఆఫీసు ఎదుట ఆందోళన చేశారు. నాయుడు పోలీసులు ఇంతో సమీపంగా ఉన్నప్పటికి ఆ ఆఫీసుపై విద్యార్థులు రాళ్ళు కూడా రువ్వారు.

పరిస్థితి ఉద్రిక్తమయినందున దాడిచేస్తున్నట్టు గ్రహించిన ఎత్తుకు యాజమాన్యం విద్యార్థుల కోర్కె ప్రకారం చేయడానికి అంగీకరించడంతో విద్యార్థులు అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

తమ పిల్లలను బయటకు వెళ్ళనివ్వకూడదని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేసినప్పటికీ పెక్కుమంది విద్యార్థులు నేడు పట్టణవీధులలో లారీలలోను, బస్సులలోను తిరుగుతుండడం కనపడ్డింది. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నివారించేందుకు పోలీసులు రహదారులలో వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

కోయంబత్తూరులోను, దాని పరిసర ప్రాంతాలలోని అన్ని విద్యా సంస్థలకు నేడు సెలవు ప్రకటించారు.

### రాజ్యాంగం 17వ భాగం ప్రతుల దగ్ధం

ఈరోడ్‌లోని ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్, మహాజన, వాసవి కాలేజీలకు చెందిన సుమారు వేయిమంది విద్యార్థులు నేడు మహాజన కాలేజీ ఆవరణ నుంచి బయలుదేరి పట్టణ వీధులలో ఊరేగింపు జరిపారు. వారు హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు. అంతేకాకుండా "తమిళనాడు వర్ధిల్లాలి" అని నినాదాలు చేశారు. ఈరోడ్ ఇక్కడకు 80 మైళ్ళ దూరంలో వున్నది.

ఎట్టకేలకు ఊరేగింపు జరిగిన సేపు వారు పట్టణం మధ్యలోగల "పిరసీ చినమలై అంగు" వద్ద సమావేశమయ్యారు. అక్కడి ఆరుగురు విద్యార్థి నాయకులు రాజ్యాంగంలోని 17వ భాగం ప్రతులను తగులబెట్టారు.

### జాతీయపతాకం దగ్ధంచేసిన విద్యార్థుల అరెస్టు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 21— నేడు జాతీయ పతాకాన్ని దగ్ధ చేసిన వలుగురు కాలేజి విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న హిందీ వ్యతిరేక ఆందోళన జరిపిన అయిదుగురు విద్యార్థులతోపాటు పోలీసులు వీరిని నిర్బంధించారు.

## అసెంబ్లీలో భాషా లోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21— మంత్రి పెద్దిరెడ్డి వ్యవసాయశాఖ: ఇంతవరకు ఆలోచనలేదు. ఈ సంవత్సరం ఆలోచన చేద్దామని ఆలోచిస్తున్నాము.

మంత్రి వి. బి. రాజు: మల్‌గుజారి అంటే ఉమర్‌గుజార్. (రెవిన్యూ శాఖ అంటే శాస్త్రం అని అర్థం)

మంత్రి వి. బి. రాజు: ఇప్పుడు బ్లాకు మార్కెట్ అనేదే లేదు

సి.పి.ఐ. రావు: భగవంతుని ముఖం చూసి, ధరలు తగ్గాయని మంత్రిగారు చెప్పగలరా?

స్పీకర్: అదంతా భగవంతుడు పున్నాడని సమ్మేళాన్నుకు.

పి.ఇ.ఐ. రావు: అయితే, ప్రభుత్వానికి భగవంతునిలో నమ్మకం లేదా?

జి. వి. అప్పారావు: ప్రభుత్వ దేవాదాయశాఖకింద జరుగుతున్న దేవుడంటే ప్రసాదం ఉద్యోగస్థులకు, పలితం ప్రభుత్వానికి. ప్రయాస ప్రజలకు. పాపం దేవుడికి.

సి.పి.ఐ. వాడ పాపిరెడ్డి: ప్రస్తుతం రాష్ట్రంలో సంభవించిన విపత్తులు రెండింటిలో ఒకటి కోపం, రెండవది ఇటీవల కాంగ్రెసు మహాసభ.

## కచ్ అవార్డుపై పాకిస్తాన్ బెదరింపు

ట్రిబ్యునల్ తీర్పును ఇండియా కొట్టివేస్తే 'తీవ్రపరిస్థితి' తప్పదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— పాకిస్తాన్‌కు 300 చదరపు మైళ్ళకు పైగా భూభాగాన్ని దత్తంచేస్తూ కచ్ పై అంతర్జాతీయ న్యాయస్థానం చేసిన తీర్పుయిన్ "తిరస్కరించవద్దని" పాకిస్తాన్ ఇండియాను హెచ్చరించింది.

ట్రిబ్యునల్ కేటాయించిన భూభాగాన్ని పాకిస్తాన్‌కు స్వాధీనం చేయడానికి ఇండియా తిరస్కరిస్తే "మరొక అవాంఛనీయ పరిస్థితి" ఉత్పన్నం కావడం తప్పదని పాకిస్తాన్ ప్రభుత్వ రేడియో పేర్కొన్నది.

"ఈ వివాదం పునరావృతం కాకుండా వుండేటట్టు చూడాలని భారతీయ అధికారులకు విజ్ఞప్తి చేయడం తప్ప ఈ దశలో మరొక ఉత్తమ మార్గంలేదు"ని వార్తా వ్యాఖ్యాన ప్రసారంలో గత రాత్రి పేర్కొనడం జరిగింది.

వాయుంత్రం వార్తాప్రసారం అనంతరం ప్రతిరోజు ప్రసారమయ్యే ఈ వ్యాఖ్యానం అధికార ప్రాముఖ్యమైనదిగా గుర్తించబడుతుంది. అంతేగాక మంత్రివర్గస్థాయి అభిప్రాయం ఈ వ్యాఖ్యానం ద్వారా ప్రతిబింబిస్తుంది.

నేపథ్యం: ఇక్కడ గుజరాత్‌లో ఫిబ్రవరి, మార్చి మాసాలలో అయిదు ప్రాంతాలకిగ్రంత ప్రదర్శనలను నిర్వహించడాని నిశ్చయించినట్లు న్యూఢిల్లీ వార్త.

## అదనపు సహాయంకోసం రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన

### కేంద్ర నాయకులు పరిశీలించవచ్చునని రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు ఆశాభావం

### కేటాయింపులలో కోతజరిగితే ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన స్తంభించిపోతతప్పదని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 21— రాష్ట్ర ప్రభుత్వం 1968-69 వార్షిక ప్రణాళికకు కేంద్ర సహాయంలో పెద్దగా కోత జరిగితే పరిపాలన స్తంభించిపోగలదని, అది ఆర్థిక సంఘిక, రాజకీయ రంగాలలో అస్థిరతకు దారితీయగలదని రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి రాజు నేడు హెచ్చరించారు.

ప్రధాని, ఉపప్రధానులతో, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షునితో చర్చలు జరిపిన తర్వాత శ్రీ రాజు ఇక్కడికి తిరిగి వచ్చారు.

శ్రీ రాజు మంత్రివర్గ విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర నాయకుల నుంచి ఎట్టి నిర్దిష్టమైన హామీ లభించకపోయినప్పటికీ, ఆర్థిక సహాయాన్ని అధికంచేసే సమస్యను వారు పరిశీలించవచ్చునని చెప్పారు.

కేంద్ర సహాయపు మొత్తాన్ని పెంచకపోతే కనీసం ప్రస్తుత సంవత్సరం స్థాయికి పునరుద్ధరించకపోతే ప్రణాళిక విరిచిపోయి, ప్రభుత్వ యంత్రాంగం కొనసాగడం కష్టసాధ్యం కాగలదని శ్రీ రాజు ఒప్పుకొన్నారు.

ప్రస్తుత స్థాయిలో ప్రణాళికను అమలు పరచడానికి కేంద్రం నుంచి 37 కోట్లు మాత్రమే లభించి, రాష్ట్రంలో 19 కోట్లను సమకూర్చుకొనవలసి వస్తే అది అసాధ్యం కాగలదని ఆయన ప్రకటించారు.

దత్తుర్ ప్రణాళికను రూపొందించిన సమయం 522 కోట్ల ప్రణాళికకు కేంద్రం నుంచి 280 కోట్ల సహాయం లభించిన పక్షంలో దాలుసిన్న రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాయం కేంద్రం దృష్టిలో వుండివుండవచ్చునని ఆయన అన్నారు.

ప్రణాళిక కాలంలో మొదటి రెండేళ్ళలోనే 118 కోట్లను సమకూర్చినందున ప్రస్తుత ప్రకారం ఇవ్వవలసినదానికంటె 26 కోట్లు ఎక్కువగా లభించినదని కేంద్రం భావిస్తున్నట్టు కనిపిస్తున్నదని ఆయనచెప్పారు.



1968 ఫిబ్రవరి 22 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మాఘ బహుళ నవమి
నవమి రా॥ 7.08 జ్యేష్ఠ: రా॥ 11.58
వర్జ్యం: ఉ॥ 7.51 వరకు

1968 ఫిబ్రవరి 23 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మాఘ బహుళ దశమి
దశమి: రా॥ 5.33 మూల: రా॥ 10.19
వర్జ్యం: రా॥ 8.48 నుంచి 10.19 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

## రాష్ట్రపతి పాలన

పశ్చిమ బెంగాల్‌లో అనిశ్చిత పరిస్థితికి స్వస్తి చెప్పడంలో కేంద్ర ప్రభుత్వం మంచి పనే చేసింది. అసెంబ్లీని రద్దుచేయడం, రాష్ట్రపతి పాలనను విధించడం కంటె ఇప్పటిలో ఆ రాష్ట్రంలో గత్యంతరంలేదు.

ఈ పరిణామంపై హోం మంత్రి శ్రీ చావన్ తన ప్రకటనలో పేర్కొన్నట్టు ఇందుకు దారితీసిన కారణాలు మూడున్నాయి. ఒకటి—రాష్ట్రంలో రాజకీయంగా సుస్థిరత లేకపోవడం. రెండవది — అసెంబ్లీ సక్రమంగా సమావేశం కాకుండా చేయడానికి ప్రతిపక్షాలు యత్నించడం. మూడవది—స్పీకరు ప్రతిసారి అసెంబ్లీని వాయిదా వేయడం.

ముఖ్యంగా మూడవది బలవత్తరమైన తక్షణ కారణ మనడంలో సందేహం లేదు. పశ్చిమ బెంగాల్ స్పీకరు శ్రీ విజయ్ కుమార్ బెనర్జీ డాక్టర్ పి. సి. ఘోష్ మంత్రివర్గాన్ని కాను గుర్తించబోనని చెబుతూ ఇప్పటికి రెండు సారు అసెంబ్లీని వాయిదా వేశారు. మరెన్ని సార్లు సమావేశం చేసినా అసెంబ్లీని ఆయన వాయిదా వేస్తూనే పోతారు.

ఇంతేకాక, తమ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడం అక్రమ మంటూ యునైటెడ్ ఫ్రంట్ పార్టీలు అసెంబ్లీ సమావేశం జరగనివ్వరాదని పట్టుపట్టి కూర్చున్నాయి. మొన్నటి అసెంబ్లీ సమావేశం జరిగిన మూడు నాలుగు నిమిషాలలో ఆయా ఫ్రంట్ పార్టీల సభ్యులు ఎంత గందరగోళం చేసిందీ విదితమే. అసెంబ్లీ వెలుపల, లోపల కూడా గందరగోళాన్ని సృష్టించి రాజ్యాంగబద్ధమైన పరిపాలన సాగకుండా చేయడమే వాటి లక్ష్యం.

ఈ పరిస్థితిని ఎదుర్కొని శాంతి భద్రతలను పునస్థాపించడానికి సమర్థమైన ప్రభుత్వం అవసరం డాక్టర్ ఘోష్ ప్రభుత్వం తాను సమర్థంగా వ్యవహరించడానికి అవసరమైన అసెంబ్లీ విశ్వాసాన్ని పొందడానికి వీలులేక పోయింది.

అంతేకాక, కాంగ్రెసు — పి. డి. ఎఫ్. మిశ్రమ పక్షం నుంచి శ్రీ అతుల్‌కోష్ ఘోష్ నాయకత్వాన కొందరు చీలిపోవడంతో ఘోష్ మంత్రివర్గం మైనారిటీ ప్రభుత్వమై పోయింది. అసెంబ్లీలో ఈ విషయం రుజువు చేయడానికి వీలులేక పోయినప్పటికి డాక్టర్ పి. సి. ఘోష్ తనకు తానే రాజీనామా చేశారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కూడా ఇలాగే మర్యాదగా రాజీనామా చేసివుంటే పరిస్థితి ఇలా పరిణమించేది కాదు.

ఏమైనా, తాను అధికారంలో కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమని భావించి ఘోష్ ప్రభుత్వం రాజీనామా చేసింది. అసెంబ్లీని సమావేశం చేయడం అసాధ్యమైపోయింది. కనుక, అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రపతి పాలనను విధించడమే కేంద్రానికి మార్గాంతరమైంది. చివరికి అదే జరిగింది.

అసెంబ్లీ రద్దు అయింది కనుక మధ్యంతరం ఎన్నికలు జరపక తప్పదు. యునైటెడ్ ఫ్రంట్ పార్టీలు, ముఖ్యంగా లెఫిను కమ్యూనిస్టు పార్టీ కోరుతున్నది ఇదే. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయినా, ఉంటే తాము అధికారంలో వుండాలి. లేకపోతే మరేపార్టీ వుండరాదు. ఇది లెఫిస్టు పార్టీ భావన.

పశ్చిమ బెంగాల్‌లో తక్షణావసరం శాంతి భద్రతల పునస్థాపన. సమారొక ఏడాదినుంచి రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమౌతున్నది. వ్యావసాయకంగా, పారిశ్రామికంగా ఉత్పత్తి దెబ్బతిన్నది. కొన్నాళ్లపాటు గవర్నరు పరిపాలనా బాధ్యతలను స్వీకరించడం వల్ల ఈ పరిస్థితి తుదుటపడవచ్చు. చక్కానిలేని పడవవలె ఎటో కొట్టుకుపోతున్న పరిపాలనా యంత్రాంగాన్ని చక్కదిద్ది పౌర జీవితం యథావకారంగా కొనసాగేట్టు చేయడం గవర్నరు కర్తవ్యం.

మధ్యంతరం ఎన్నికలు జరిపినా, తిరిగి ఏ పార్టీకి మెజారిటీ రాకపోతే ఏమి చేయడమన్నదొక ప్రశ్న. క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసు మెజారిటీని కోల్పోవడానికి ఇతర రాజకీయ పక్షాల బలం కంటె దాని ఆంతరంగిక బలహీనతే కారణం; దాని నాయకత్వంలో చీలికలే కారణం. ఈ సంగతిని గ్రహించి కాంగ్రెసు అగ్రనాయకత్వం ధైర్యంగా రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను చక్కదిద్దడానికి పూనుకుంటే దాని నుంచి ఆవాంఛనీయ వ్యక్తులను, అవకతవకలను తొలగించి వేసే, కాంగ్రెసు తిరిగి ప్రజా విశ్వాసాన్ని పూర్వం వలె చూరగొనడం కష్టం కాదు. వామపక్షాల పరిపాలనను కొన్నాళ్ళపాటు రుచి చూచిన తర్వాత బెంగాల్ ప్రజలకు వాటిపట్ల ఇంకా భ్రమలు మిగిలివుంటాయని అనుకోనక్కర లేదు. అయితే, దీన్ని కాంగ్రెసు సద్వినియోగం చేసుకోగలగాలి. తన ఇంటిని తాను ముందు చక్కదిద్దుకోగలగాలి.

లేకపోతే, మధ్యంతరం ఎన్నికలు కూడా పశ్చిమ బెంగాల్ రాజకీయ అస్థిరతకు పరిష్కారం కాకపోవచ్చు క్రిందటి ఎన్నికల ఫలితాలను పోలినవే తిరిగి సిద్ధించవచ్చు. ఇటి పరిస్థితి రాకుండా కాంగ్రెసు అగ్ర నాయకత్వం, రాష్ట్ర కాంగ్రెసు వాదులు జాగ్రత్త పడాలి.

## గజేంద్రగడ్కర్ ఉద్యమం

లక్ష్యాలు ఉదాత్తమైనంత మాత్రాన చాలదు; వాటికై అనుసరించే మార్గాలు కూడా ఉదాత్తమైనవిగా వుండాలి.

ఇది గాంధీజీ ముఖ్యసూత్రం. దేశస్వాతంత్ర్యానికై జరిగిన చరిత్రాత్మక మహోద్యమంలో ఆయన ఈ సూత్రాన్ని ప్రాతిపదికగా పెట్టుకునే పోరాడారు.

ఆయన తర్వాత ఈ సూత్రం విస్మృతి గర్భంలో లీనమైపోయింది. ఈనాడు ఉద్యమాలకు కొదవ లేదు. వాటిని నడిపించే పార్టీలకు కొదవ లేదు. అన్ని పార్టీలు ప్రజా శ్రేయస్సే తమ లక్ష్యమని చెబుతున్నాయి. ఇది నిజమేనని ఒప్పుకున్నప్పటికి అవి అనుసరిస్తున్న మార్గాలను నీతివంతమైనవిగా అంగీకరించడం సాధ్యమా?

ప్రజలలో అసంతృప్తి వున్నమాట నిజమే ఆ అసంతృప్తికి అధికారంలో వున్న ప్రభుత్వాల అసమర్థత కారణ మన్నమాట నిజమే ప్రజలను వేధిస్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. నిత్యావసర వస్తువుల కొరత, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి వన్నీ ఎక్కడి వక్కడే మిగిలిపోయాయి. నిజమే

అయితే వీటిని పరిష్కరించడానికి, ప్రజా జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి రాజకీయ పక్షాలు అనుసరిస్తున్న మార్గాలు మాత్రం హర్షించదగినవిగా లేవు. బంద్‌లు, సమ్మెలు, హర్తాల్స్, ఘెరావులు, దౌర్జన్య చర్యలు ఇవి సమస్యలను పరిష్కరించకపోగా, కొత్తవాటిని సృష్టిస్తున్నాయి. వీటిని ఆసరా చేసుకుని, దేశ సమైక్యానికి, వివిధ వర్గాల మధ్య సామరస్యానికి హానికరమైన విచ్ఛిన్నకర శక్తులు తలెత్తుతున్నాయి.

ఈ పరిస్థితిపట్ల విషణ్ణులై శ్రీ గజేంద్రగడ్కర్ ఇటీవల బొంబాయిలో ప్రారంభించిన మాతనోద్యమం ఎంతైనా హర్షించదగింది. ఆయన ఇండియా మాజీ ప్రధాన న్యాయమూర్తి. ప్రస్తుతం బొంబాయి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్. పెక్కుమంది మేధావులు దేశ సమస్యలపై ప్రకటనలతో, ఉపన్యాసాలతో పంతృప్తిపడుతున్న సమయంలో ఆయన కార్యరంగంలోనికి దుమికి, విద్యాధికులైన యువతీ యువకులకు నాయకత్వం వహించి, బొంబాయి వీధులలో ఊరేగింపు జరిపి, ఒక విశిష్టమైన ఉద్యమానికి ప్రారంభకులు కావడం నిజంగా మెచ్చదగింది.

ఆయన ఉద్యమ లక్ష్యాలు దేశ సమైక్యాన్ని పరిరక్షించడం, అసంతృప్తి వ్యక్తీకరణకు సౌమ్యమార్గాలనుసరించడం, ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడడం, విద్యార్థులను పార్టీ రాజకీయాలకు దూరంగా వుంచడం.

రాజకీయ పక్షాల బంద్‌లవలె ఇది "నెగెటివ్" ఉద్యమం కాదు; "పాజిటివ్" ఉద్యమం. ఉత్తమ లక్ష్యాలను ఉత్తమ మార్గాలలో సాధించడానికి ఉద్దేశించిన ఉద్యమం. నైతికపు విలువలకు ప్రాధాన్యాన్ని పునఃప్రతిష్ఠించే ఉద్యమం.

ఇది బొంబాయిలోనే కాదు; అన్ని రాష్ట్రాలలో ప్రారంభం కావలసిన ఉద్యమం. ఆంధ్రప్రదేశ్‌లో సయితం ప్రజా జీవనంలో ఉదాత్తతను కాంక్షించేవారు ఇటి ఉద్యమాన్ని ప్రారంభించగలరని ఆశించవచ్చునా?

షేక్ అబ్దుల్లా విడుదల దృష్ట్యా తిరిగి తలయెత్తిన

# కాశ్మీర్ సమస్యను ఎలా ఎదుర్కోవాలి?

షేక్ అబ్దుల్లా విడుదలతో కాశ్మీర్ సమస్య లేదా వివాదం తిరిగి తీవ్రం కావడం సహజం. దాన్ని మనం ఎలా పరిష్కరించబోతున్నాము?

ఒకటిన్నర దశాబ్దాల తమ పౌరుల భవిష్యత్తును తీర్చి దిద్దే హక్కు సంస్థానాధీశులకు వుండాలని బ్రిటిషు ప్రభుత్వం ఒత్తిడి చేయకపోయినా, ఈ హక్కును కాంగ్రెసు ఆమోదించకపోయినా మనకు కాశ్మీర్ సమస్య అనేదే వుండేది కాదు. అప్పటి వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో రెఫరెండం జరగాలని బ్రిటిషు ప్రభుత్వం ఒత్తిడి చేసింది. మరి, అధికారం మార్చడికి పూర్వం ఇలాంటి రెఫరెండం హైదరాబాద, జునాగఢ్ కాశ్మీరులలో జరగాలని ఇండియా కూడా ఒత్తిడి చేసివుండవలసింది కదా? అప్పట్లో కాశ్మీర్ పాకిస్తానిపట్ల అభిమానం చూపించివుండేదో, లేదో తెలియదు. ఏది జరిగినా, మన కు సంవత్సరాల తరబడి ఈ బాధ తప్పివుండేది.

అలా జరిగితే బాగా వుండేదా? ఇలా జరిగితేమైనా వుండేదనే ఇప్పుడు అనుకోవడం ప్రయోజనం లేదు. అలాగే పాత వాగ్దానాలను పునశ్చరణ చేసి కూడా ప్రయోజనం లేదు. ఆ పాత వాగ్దానాలను అమలు పరచడం వల్ల ఎస్థితి మరింత అధ్వాన్నమౌతుందే కాని, చక్కబడదు

ఇండియా కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరుపుతానని చేసిన వాగ్దానం చట్రంలో కరిపింది. ఇండియాలో కాశ్మీర్ భాగమని కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు ధ్రువపరచేస్తూ 1953 ఆగస్టులో షేక్ అబ్దుల్లా బర్తరఫ్‌ను పూర్వమే నిర్ధారించింది. ఇప్పుడు రెండు పక్షాలు తమ పూర్వపు వైఖరిని మార్చుకున్నాయి. 20, లేదా 15 సంవత్సరాల క్రిందట జరిగిన ఆ పాత సంగతులన ఇప్పుడు త్రవ్వి లాభం లేదు.

లోగడ ఈ సమస్యా పరిష్కారానికి సమితి, ఇండియా ప్రభుత్వం, జాతీయ మహాసభ చేసిన సూచనలను ఇప్పుడు ప్రస్తావించి ప్రయోజనంలేదు. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మారాయి.

ఇండియాకు, పాకిస్తానుకు, కాశ్మీర్ పక్షాలకు అమోదయోగ్యమైన పరిష్కారాన్ని తాను సూచించగలనని షేక్ అబ్దుల్లా అన్నాడు. ఇది చాలా ప్రశ్నలను రేకెత్తిస్తున్నది. అసలు అలాంటి పరిష్కారం సాధ్యమా? అన్నది మొదటి సందేహం అదర్శాలతో కూడిన పెక్కు పరిష్కార మార్గాలు అవకాశాలో విఫలమైనవన్న సంగతి మనకు తెలియనిది కాదు.

శ్రీ

ప్రేమ్‌భాషిన్

### జర్మని ఉదాహరణ

విభాగిత జర్మనీ పునరేకీకరణ ఇందుకు ఒక ఉదాహరణ. ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాల మధ్య ఉద్రిక్తత తొలగనంతవరకు జర్మనీ సమస్యా పరిష్కారం కాదు. తటస్థ, నిష్పక్ష జర్మనీ ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాలమధ్య సయోధ్య సాధించగలదని వాదించబడుతున్నది. కాని, జర్మనీ ఏకమైతే, తమ భద్రతకు భంగకరమని రష్యా భయపడుతున్నది. అయినప్పటికి, జర్మనీ సమైక్యత ప్రయత్నాలన్నింటిని అది ప్రతిఘటించింది. జర్మనీ పునరేకీకరణ జరగాలని కోరుతున్న ఎన్నో జర్మనీలో ఇప్పుడు వాస్తవ దృష్టి నర్పించింది. జర్మనీలో రెండు రాజ్యాలున్నప్పుడు వాస్తవాన్ని గుర్తిస్తే, జర్మనీ దిష్ట కాలిక ప్రయోజనాలు నెరవేరగలవని ఇప్పుడు భావించబడుతున్నది. మొదటిలో 1967 డిసెంబరులో జరిగిన యుగో స్లావిక్ డెమొక్రాట్ల మహాసభలో తూర్పు జర్మనీని, ఓడర్ నీసెనదీతీరాన్ని గుర్తించాలన్న తీర్మానం ఆమోదించబడింది. ఈ మహాసభ సూచించిన పరిష్కారమార్గం కాశ్మీరుకు కూడా వర్తిస్తుంది. కాశ్మీర్ సమస్య పరిష్కారం కాదనే ఇండోపాక్ మైత్రి పాధ్యం కాదంటున్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారమంటే కాశ్మీర్ ఏకీకరణ, మరి, అది ఇండోపాక్ మైత్రి లేకుండా జరగదు. ఈ విధంగా ఈ వివక్షకం నుంచి మనం బయటపడలేము.

అత్యధిక సంఖ్యాకులైన హిందువుల మధ్య తమకు భద్రత లేదని ముస్లిమ్‌లలో బాలామంది భావించడంవల్లనే దేశవిభజన జరిగింది. ఈ భయాన్ని పోగొట్టడంలో మన జాతీయవాదం విఫలమైనందువల్లనే దేశ విభజన జరిగింది. ఈ భయం మరొక రూపం ధరించింది. అల్పసంఖ్యాకులలో తమకు భద్రత లేదని ముస్లిమ్ అల్ప సంఖ్యాకవర్గం భావిస్తే, పాకిస్తాన్‌లోని అదే ముస్లిమ్‌వర్గం తమ పొరుగునే వున్న బలీయమైన "హిందుస్తాన్"ను చూచి భయపడడం సహజమే. ఈ భయంవల్లనే ముస్లిమ్‌లు ఒక విదేశ రాజ్యం సహాయంతో లోగడ ప్రత్యేక రాజ్యం సంపాదించుకున్నప్పుడు అది భయంతో వారిప్పుడు రష్యా సహాయంతనో, చైనా కొన్నాళ్లుతోనో ఇండియాతో సమానమైన బలాన్ని సంతరించుకొనడానికి కృషిచేయడం సహజమే. కాని, జనాభా, వనరులు, విస్తీర్ణం మొదలైనవాటిని బట్టి చూస్తే ఇండియాతో సమానిశ్చాన్ని తాము ఎన్నడూ సంపాదించుకోలేమని పాక్ వాసులు, నాయకులు గుర్తించడంలేదు. ఇండియాను ఓడించి దేశాన్ని ప్రాభవాన్ని పాకిస్తాన్ అందచేయగలదని, కాని, ఇండియాను యుద్ధంలోకి దింపితే, అది దుర్నిరీక్ష్యమైన శక్తిని ప్రదర్శించగలదు అప్పుడు బహుశా ఇండియా ప్రజాస్వామ్యం, లిబరలిజం కూడా మటుమాయమ కావచ్చు. అలాంటి పరిస్థితి. కొన్ని తరాలవరకు కూడా ఇండోపాక్ మైత్రి అనేది ఎగిరే కలే కాగలదు.

కాశ్మీర్ వివాదంలోకి పాకిస్తాన్‌ను కూడా లాగాలని షేక్ అబ్దుల్లా ప్రయత్నిస్తున్నాడంటే, ఎయిన ఇండియా, పాకిస్తాన్‌లకు సమానమైన ప్రతిపత్తి నివ్వాలని కోరుతున్నాడన్నమాట.

(సశేషం)

# రాజాజీ, కామరాజ్ ప్రసంగాలపై

## మధులిమాయే విమర్శ

### స్వతంత్ర, డి.ఎం.కె. ఎం.పి.ల నిరసన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21—

ఇండియన్ యూనియన్ నుంచి తమిళనాడు వేర్పాటుకు ప్రచారం చేయాలని మదురై విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన సమితి నిర్ణయించినట్టు వచ్చిన వార్తలపై లోకసభ సావధానతీర్మానాన్ని పరిశీలించేటప్పుడు భాషాసమస్యపై సభ్యుల ఆగ్రహావేశాలు పెలుబికినవి.

ఇండియన్ యూనియన్ నుంచి మద్రాసు విడిపోతేహోరీతి వ్యవహరించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీ రాజగోపాలాచారి, శ్రీ కామరాజ్‌లు చేసిన ప్రసంగాలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవా అని శ్రీ మధులిమాయే (ఎస్.ఎస్.పి.) ప్రశ్నించినప్పుడు డి.ఎం.కె. స్వతంత్రపార్టీల సభ్యులు తీవ్ర విరసన తెలిపారు.

శ్రీ రాజగోపాలాచారి ఏన్నడు ఆ విధంగా మాట్లాడలేదని శ్రీ వి. కృష్ణమూర్తి (డి. ఎం. కె.). ఆదార్యరంగా (స్వతంత్ర) పేర్కొన్నారు.

ఆ ప్రసంగాలు విన్నవారు తమతో చెప్పారని శ్రీ మధులిమాయే అన్నారు.

శ్రీ కామరాజ్ ఎన్నడు అట్టి ప్రసంగం చేయలేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామసుభగసింగ్ అన్నారు.

శ్రీ రాజగోపాలాచారిని గురించి శ్రీ మధులిమాయే చెప్పినదంతా తప్పు అని ఆదార్యరంగా అన్నారు.

ప్రాంతీయ, సంకుచిత దృక్పథాలను కేంద్రం ప్రోత్సహిస్తున్నదని శ్రీ డి. ఎన్. పటోడియా (స్వతంత్ర) ఆరోపించారు. ఈ విధ్వంసకర కార్యకలాపాలకు స్వస్తి చెప్పడానికి సముచితమైన వాస్తవ దృక్పథాన్ని అవలంబించడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నదా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రతిపక్ష సభ్యులందరూ సమావేశమై వాస్తవ దృక్పథం ఏమిటో ప్రభుత్వానికి తెలియజేస్తారా? అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రశ్నించారు.

రమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాసులోని విద్యార్థులను రెచ్చగొట్టినట్టు డి. ఎం. కె. గ్రూప్ నాయకుడు శ్రీ కె. అంబజగన్ వ్యాఖ్యానించినప్పుడు సభలో గందరగోళం చెలరేగింది.

అంతకుముందు శ్రీ ఎస్. కె. సాల్వే (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు హోంశాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. సి. జమీర్ సమాధానం చెబుతూ మద్రాసులోని విద్యార్థులలో కొంతమంది పెత్రోలనుపోసి తమిళనాడు వేర్పాటుకు ఆందోళన చేస్తున్నట్టు పత్రికలలో వార్తలు వచ్చినవని అన్నారు.

దీనికి సంబంధించిన వార్తా వివరాలు సంవత్సరంపిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరినదని ఆయన పేర్కొన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో భాషాపరమైన ఆగ్రహావేశాలు పెల్లుబికిన విషయం అందరికీ తెలుసునని, అందువల్లనే దేశ దేశపౌరుల్ని దృష్టిలో వుంచుకొని జాగరూకతతో అలోచించాలని ప్రభుత్వం పదే పదే విజ్ఞప్తి చేసినదని శ్రీ జమీర్ పేర్కొన్నారు.

అటి ఆందోళనలకు వ్యక్తి చెప్పే నిమిత్తం రాజకీయ పక్షాల నాయకుల సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినదా? అని శ్రీ పాల్వే ప్రశ్నించారు. వాస్తవాలను పరిశీలించిన తర్వాత ఏమి చర్యలు గైకొనాలో ప్రభుత్వం నిర్ణయించగలదని మంత్రి సమాధానం చెప్పారు.

విద్యార్థులు ప్రారంభించిన పేర్పాటు ఉద్యమానికి రాజకీయపక్షాల మద్దతు కలదా? అని శ్రీ బాండ్ గోయల్ ప్రశ్నించగా, ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని మంత్రి అన్నారు.

ఈ తీర్మానాన్ని పరిశీలించకుండా చేయడానికి అంతకు ముందు శ్రీ ఎన్. శ్రీకంఠన్ నాయర్ (ఆర్. ఎస్. పి.), శ్రీ ఎస్. కందప్పన్ (డి. ఎం. కె.) విపల ప్రయత్నం చేశారు.

కాంతి భద్రతలను కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదికాబట్టి ఈ తీర్మానాన్ని పార్లమెంటు పరిశీలించవలసిన అవసరం లేదని శ్రీ కందప్పన్ చెప్పారు.

రాజ్యాంగాన్ని తగులబెట్టిన విద్యార్థులపై కేసును సమర్థవంతంగా జరిగింది కాబట్టి ఈ తీర్మానాన్ని పరిశీలించవలసిన అవసరం లేదని శ్రీ కందప్పన్. చెప్పారు.

## సేవాల్ రద్దు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 21 — నేపాల్ రాజు మహేంద్ర ఈ ఏడాదిలో బోపాయిట్ యూనియన్ సందర్శించగలదని ఉన్నవారని శ్రీ త్రిభువన్ విస్తా విన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

బోపాయిట్ యూనియన్ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని ఆయన అంగీకరించినట్టు శ్రీ విస్తా తెలియజేశారు.

నేపాల్‌లో వైనాయకులారి త్వరలో తిరిగి తన పదవిని చేపట్టగలరని విశ్వాసం వ్యక్తపరిస్తున్నట్టు ఆయన చెప్పారు.

# ప్రభుత్వ సంస్థలలో సీనియర్ పదవులు

## అభ్యర్థుల నియామకం విషయమై రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

ప్రభుత్వరంగం పట్ల ఏమాత్రం విశ్వాసంలేని వ్యక్తులను ప్రభుత్వ రంగంలోని సంస్థలలో ఉన్నతాధికారులుగా నియమించడం పట్ల ప్రభుత్వాన్ని నేడు రాజ్యసభలో పలువురు కాంగ్రెసు సభ్యులు విమర్శించారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ చైర్మన్‌గా శ్రీ భరత్ రామ్‌ను నియమించడంపై ముఖ్యంగా ఈ విమర్శ చేయడం జరిగింది. "శ్రీ భరత్‌రామ్ స్వతంత్రపార్టీని బలపరచే వారిలో ఒకరు కాదా? ప్రభుత్వ రంగంలో ఆయనకు ఎమాత్రం విశ్వాసంలేని విషయం నా వివరం కాదా? అని శ్రీ అర్జున అరోరా ప్రశ్నించారు.

శ్రీ భరత్‌రామ్ చైర్మన్ కాకముందు, "కంపెనీ భద్రులలో" ప్రయాణించి వారిగా తన్ను, ఏవిల్ ఎయిర్ లైన్స్‌లో ఆయనకు ఏమైన అనుభవం వున్నదా అని కూడా ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థలలో నియమించేటప్పుడు అవ్యక్తుల రాజకీయ అనుభవాన్ని పరిశీలించడం జరగదు. శ్రీ భరత్ రామ్ ఎన్డాకి చెందిన వ్యక్తి కనుకింకా తెలియదని పౌర విమానయాన శాఖమంత్రి శ్రీ కరణ్‌సింగ్ తెలియజేశారు.

వ్యాపారరంగంలో తమకున్న అనుభవం ద్వారా సంస్థను అభివృద్ధి చేయగలరన్న దృక్పథంతోనే శ్రీ భరత్‌రామ్‌ను చైర్మన్ పదవి నివ్వడం జరిగిందని మంత్రి శ్రీ కరణ్ సింగ్ వివరించారు.

దీనిపై ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ, శ్రీ అరోరా ప్రశ్నకు నిర్దిష్టమైన సమాధానమివ్వవలసిందిగా మంత్రిని శ్రీ మోహన్ ధారియా కోరారు.

ప్రభుత్వరంగంలో శ్రీ భరత్‌రామ్‌కు విశ్వాసం వున్నదో లేదో తెలపాలని కూడా ఆయన కోరారు. ప్రభుత్వ సంస్థలలో ఉన్నత పదవులలో నియమింపబడిన వ్యక్తులు సంస్థ అభివృద్ధికి కాకుండా వినాశనికి దోహదం చేస్తున్నారని ఆయన అరోపించారు.

దీనితో చైర్మన్ శ్రీ వి. వి. గిరి జోక్యం చేసుకొని ఈ ప్రశ్నకు సంబంధించిన వివిధ పార్శ్వాలు వచ్చిన దృక్పథాలు కలిగివున్నారని, అందరి అభిప్రాయాలను గౌరవించాలని అన్నారు. ఈ విషయమై ఎక్కువ సమాచారం కావాలంటే పిదిగా ఇంకొక తీర్మానం ప్రతిపాదించవలసిందిగా ఆయన సలహానిచ్చారు.

## "ఆందోళనను విరమించండి"

### ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 21—విద్యార్థులలో ఎక్కువ మంది తమకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ సాగిస్తున్న ఆందోళనను ప్రజలు పాక్షికతతో అవగాహన చేసుకొన్నారని, అందువల్ల వెంటనే ఆందోళనను విరమించి తరగతులకు హాజరు కావలసిందిగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి వేడు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యను అర్థం చేసుకొన్నదని ఇప్పుడు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఈ సమస్య పరిష్కారానికి యత్నిస్తున్నవని సమ్మెను కొనసాగించినందువల్ల సాధించ ఫలితమేమీ వుండబోదని డాక్టర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సమ్మెను కొనసాగించినందువల్ల విద్యార్థులు తమ విలువైన కాలాన్ని, విద్యార్థి జీవితాన్ని పొగొట్టుకొంటారని, అందువల్ల వెంటనే క్లాసులకు తిరిగి హాజరుకావాలని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన

### కొన్నిచోట్ల పరిమించగా, కొన్నిచోట్ల కొనసాగుతున్న స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21— అనంతపురం జిల్లా హిందూపురంలోని కాలేజీని హిందీ వ్యతిరేక ఆందోళన నేపథ్యలో 27వ తేదీ వరకు మూసివేశారు.

కాలేజీని మొన్న తిరిగి తెరవడం జరిగిందని, హిందూపురం మునిసిపల్ చైర్మన్, కాలేజీ కమిటి అధికారులు సర్వజెప్పిన పరిణామం విద్యార్థులు ఆరోజు తరగతులకు హాజరయ్యారని. అయితే గంట తరువాత వారు బయటకు వచ్చారని మిన్న ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

వాటిలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు. ఇతర కాలేజీలు, హైస్కూల్స్ మామూలుగానే పని చేస్తున్నవి.

పీటాయి కాలేజి, మదనపల్లి కాలేజి విద్యార్థులు మిన్న తరగతులకు హాజరు కాలేదు. తిరుపతిలో కాలేజీలు తెరచి వున్నటికి, శ్రీ వెంకటేశ్వర అర్ట్సు కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు తమ తరగతులకు హాజరు కాలేదు. "పరీక్షలు" జరగకుండా చేసేమిత్రం నెల్లూరు మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులు సమ్మె చేశారు.

కావలి మి జనవరి భారతి కాలేజీని నిరవధికంగా మూసివేశారు.

కర్నూలు పట్టణంలో విధింపబడిన 144 సెక్షన్‌ను 24 వ తేదీవరకు పొడిగించారు.

### తిరుపతిలో కొన్ని కాలేజీల విద్యార్థులచే ఆందోళన కొనసాగింపు

తిరుపతి, ఫిబ్రవరి 21— తిరుపతి వెంకటేశ్వర అర్ట్సు కాలేజీ విద్యార్థులు తమ హిందీ వ్యతిరేకాందోళనను కొనసాగించారు.

విద్యార్థుల వైస్సు అపో యేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. నెయ్యూద్ నా హిదీ (శ్రీమతి ఎస్. పి.) నేడు నిరాహారదీక్ష జరిపారు.

శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు నేడుకూడా తమ సమ్మెను కొనసాగించారు. పాలిటెక్నిక్, ఎగ్రికల్చరల్ కాలేజీ, ఓరియంటల్ కాలేజీలు మామూలుగా పని చేస్తున్నవి. అట్టు హైస్కూల్స్‌కు విద్యార్థులు మామూలుగా హాజరౌతున్నారు.

### పరీక్షలు వాయిదా వేయాలని రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థన

విజయవాడ ఫిబ్రవరి 21 — రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఇక్కడ మార్చి 17,18 తేదీలలో జరిగినది.

భాషా సమస్యపై ఆందోళన జరపడం వల్ల కొన్నిచోట్ల పూర్తికానందున, హైస్కూల్, కాలేజి, విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థుల పరీక్షలను ఒక నెలరోజులపాటు వాయిదావేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

త్రిభాషా తీర్మానాన్ని రద్దుచేయాలని, ప్రాంతీయులు ఉద్యోగాలు ఎస్టాబ్లిషుమెంటు పర్సంటు ఉద్యోగాలు కావాలని, ప్రధానమైన 14 భాషలను అధికార భాషలుగా గుర్తించవలసి వాటు దేశంలోని ఇతర భాషల అభివృద్ధి కూడా ప్రభుత్వం సంకల్పించాలని మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

## వ్యాక్టరీలో ప్రమాదం

పూనా, ఫిబ్రవరి 21— ఇక్కడకు సమీపంలో గల కర్కీలో మందుగుండు సామాగ్రి తయారుచేసే ఫ్యాక్టరీలో న

# రాష్ట్ర పరిపాలనలో అవకతవకలు

## అసెంబ్లీలో బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో స్వపక్ష, ప్రతిపక్ష సభ్యుల అసంతృప్తి

("ఆంధ్రజ్యోతి" ఏప్రిల్) హైదరాబాద్, ఫిబ్రవరి 21—

అసెంబ్లీలో నేడు బడ్జెట్‌పై జరిగిన రెండవ రోజు చర్చలో ప్రభుత్వ పరిపాలనపట్ల కాంగ్రెసు సభ్యులతోసహా పలువురు ప్రతిపక్ష సభ్యులు తమ ప్రసంగాలలో అసంతృప్తిని వ్యక్తం చేశారు.

### విధేయులైవున్న మిత్రులకు అయుధాలు

రాజ్యసభలో శ్రీ చౌన్ సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— ప్రతిపక్ష నేతలుగా వున్న మిత్రులకు అయుధాలను ఇచ్చే విధానాన్ని హోంమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు సమర్థించారు.

రాజ్యసభలో శ్రీ ఎన్. ఎస్. ఖండారి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ విధేయులైన నాగాలు, మిజోలు ఇద్దరు ప్రధాన శత్రువులకి అవసరమని ఆయన అన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వపైపు ఇరిలో తప్పేమీలేదని ఆయన చెప్పారు. విధేయులైన మిత్రులకు అయుధాలను ఇచ్చి ఉన్నారు వలంటర్ల బృందాలకు కూడా రూపంలో జరుగుతున్నదని, లగిన పర్యవేక్షణకూడా కలదని శ్రీ చవన్ తెలియజేశారు.

కాశ్మీర్‌లో విధేయులైనవారికి కూడా ప్రభుత్వం అయుధాలు ఇస్తుందా అని శ్రీ ఎం. డి. మణి అడిగినప్రశ్నకు శ్రీ చవన్ సమాధానం చెప్పలేదు.

ప్రభుత్వానికి సహాయం చేసేవారికి అయుధాలు ఇవ్వకపోవటం వారు ప్రభుత్వానికి ప్రమాదకారిగా మారగలదన్న శ్రీ మణి అభిప్రాయంతో తాను ఏకీభవించం తాలనని శ్రీ చవన్ చెప్పారు.

### ప్రభుత్వ పథకాలు

శ్రీ లచ్చన్న ఏమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 21—(ప్రత్యేక తర్సు) నిన్న అందినవరకు ఇచ్చాము మిగిలినవి ఈ దిగువ పొందుపరుస్తున్నాము ఎడిటర్)

పశుయాదవర్ ధాన్యం స్వయంగా నందిస్తున్న కార్మికుడు కిలో బియ్యం 90 పైసలతో లేక రూపాయికో కొంటుండగా, అంధ్ర మంది బియ్యం కొనుగోలు చేసిన కెరళీయ కార్మికుడు, అదే బియ్యాన్ని కిలో 80 పైసలకు సంపాదించ గలుగుతున్నాడని ఆయన అన్నారు.

ఇది మనం అనుసరిస్తున్న అద్భుతమైన రేషనింగ్ విధానమని ఆయన పేర్కొన్నారు.

ఎంతమంది చెల్లించగలిగితే, బియ్యానికి కొరతలేదని. ఎక్కువధర చెల్లించలేని వారికే తక్కువ బియ్యం దొరుకుతున్నదని ఆయన అన్నారు.

కళ్యాణదుర్గ వస్త్రపుల ధరలు నానాటికి పెరిగిపోతూ, వాణిజ్య సంఘం ధరలు ఎదిపోతున్న సంగతి పత్రికలలో మం దేశమున్నదని. ఇది పదు ఆర్థిక విధానంపై మరేమిటోదని ఆయన తెలియజేశారు.

ప్రణాళికను వాయిదా వేయాలని స్వతంత్రపార్టీ సూచించినప్పుడు కాంగ్రెసు అసహనం వ్యక్తంచేసింది. అయితే ఇప్పుడు మనం అనుభవిస్తున్నదేమిటని ఆయన ప్రశ్నించారు.

తృతీయ ప్రణాళిక పూర్తి కావడంతో ప్రభుత్వం సంపన్న ప్రణాళికను అమలు జరుపుతోన్న స్థితిలో ప్రభుత్వంలోనిది అయిన అన్నారు.

ప్రభుత్వం విధేయం తీసుకుండా హైదరాబాద్‌లో ఎ. ఐ. సి. సి ఏర్పాటుకు తన మొత్తం యంత్రాంగాన్ని సమీకరించి ఉపయోగించినదని శ్రీ లచ్చన్న అన్నారు.

ఇంత అల్పవ్యవధిలో అంతటి గొప్ప ప్రదర్శన జరపగలిగినందుకు ఏ పార్టీకి హర్షించవలసినదేనని అంటూ. "అది మా మాట కాదు మీ మాటే అంటారేమో! మాకెందుకు కడుపుమంట అంటారేమో! ఇంత న్న బ్రహ్మాండమైన సభలు మాకూ వాళ్ళన్నారు కూడా మీరు చేసిన ఎటువంటి గురించి ప్రజలకు అనుకుంటున్నారో చెప్పడమే మా పని" అని శ్రీ లచ్చన్న సమాధానపరిచారు.

ముఖ్యమంత్రి: ఇతరులు కష్టపడి మాట్లాడితే లాభ లేదు

అన్నన్న ఒకటి కష్టపడి, ఇవన్నీ అబద్ధాలని, ఎందుకు, ముందుగా అంటే సరిపోదు ఇతరులు ఎదురుకోవటమన్నారో మీకు చెప్పడం మా పని.

"మంగళం అతిథులతో సిన్నాసుపత్రులు కట్టిన పట్టణ ఎవరు, ఎవరు వెళ్ళిపోగానే వెనుక చూసారా మంత్రిగారు బాగా స్కూలు అనుకుంటారు. ఆ మాటలు మీకు ఎవరివి? మాకు వచ్చిన్నాయి. మాకు వచ్చినవంటే మీకు చెప్పడం మా పని మీ ఎంత అద్భుతాన్ని చెప్పుకు తిప్పుతారు".

"మా ఇంటిలో ప్రతి రాయి తయ్యడానికి మక్కువమాయ వచ్చింది గారిపాన. మీకు అలాంటి దేశ తప్పదు" అని అయన అన్నారు.

### మద్యపాన నిషేధాన్ని రద్దుచేయాలని ప్రజలు

తన రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని రద్దు చేసిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అభిప్రాయాలను గౌరవించడానికైనా కనీసం మద్యపాన నిషేధాన్ని రద్దు చయాలని శ్రీ లచ్చన్న ప్రభుత్వాన్ని కోరారు.

అధికారంలో వున్న వారు తమ రాజకీయ స్వార్థి ప్రయోజనాల కోసమే సమైక్యతను చెప్పారు గని ప్రజల క్షేమం కోసం కాదని అయిన ఆరోపించారు.

అలా కాని పక్షంలో రెవిన్యూ మంత్రి దుర్భిక్షానికి గురైన పశ్చిమ ప్రాంతం నుండి ఇచ్చిన ఉద్యోగాలు రద్దు చేయాలని సి. సి. వ్యవహారాలపై ఉన్నత స్థాయి దర్శనలో హాజరవడానికి ఢిల్లీ ఎందుకు వెళ్ళారని అయిన ప్రశ్నించారు.

తమ రాజకీయ ప్రత్యర్థులు కొందరిపై ఎగ్రీమెంట్ కుదిరినట్లే ఎం. టి. రాజు కమిటీని నియమించి, ఆ కమిటి సిఫారసులు అమలు జరుపుతున్నారని అయిన అన్నారు.

నాగార్జున సాగర్ పై దృష్టి పెట్టి అవసరం లేదని శ్రీ లచ్చన్న ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాజెక్టును కడుపుపై అంతిమ పరిణామంలో కేంద్రానికి ప్రమేయం లేదని అయిన చెప్పారు.

దీనివల్ల రాష్ట్రానికి ఎంతో నష్టం వాటిల్లుతున్నదని కూడా శ్రీ లచ్చన్న వివరించారు.

శ్రీ తాళ్ళ లక్ష్మయ్యనాయుడు (కాంగ్రెసు) మద్యపాన నిషేధాన్ని రద్దు చేయాలని కోరారు.

శ్రీ మూలే వెంకట నారాయణ (కాంగ్రెసు) అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అభిప్రాయాలను గౌరవించడానికైనా కనీసం మద్యపాన నిషేధాన్ని రద్దు చయాలని శ్రీ లచ్చన్న ప్రభుత్వాన్ని కోరారు.

అధికారంలో వున్న వారు తమ రాజకీయ స్వార్థి ప్రయోజనాల కోసమే సమైక్యతను చెప్పారు గని ప్రజల క్షేమం కోసం కాదని అయిన ఆరోపించారు.

అలా కాని పక్షంలో రెవిన్యూ మంత్రి దుర్భిక్షానికి గురైన పశ్చిమ ప్రాంతం నుండి ఇచ్చిన ఉద్యోగాలు రద్దు చ

# రాష్ట్రపతి పాలన పశ్చిమబెంగాల్ పి.సి.సి. అధ్యక్షుని హర్షం

కలకత్తా, ఫిబ్రవరి 21—

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడంపట్ల పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్లచంద్ర సుందర్ నిన్న హర్షం వెలిబుచ్చారు. మధ్యంతరం ఎన్నికలకు కాంగ్రెసు పార్టీ సిద్ధంగా వున్నదని కూడా ఆయన అన్నారు.

పాషిక దృక్పథంగల స్వీకరణకు, కాంగ్రెసు నుంచి చీలిపోయినవారి స్వార్థ ప్రయోజనాలకు లొంగరాదని కాంగ్రెసుపార్టీ చేసిన నిర్ణయం సముచితమైనదని ఆయన అన్నారు.

త్వరలో మధ్యంతరం ఎన్నికలు జరిగిన పక్షంలో కాంగ్రెసు పార్టీ తగు మెజారిటీతో తిరిగి అధికారంలోకి రాగలదని ఆయన స్పష్టంచేశారు.

## "దురదృష్టకరం"

జాతీయ ప్రగతిలో ఎప్పుడూ అగ్రగామిగా వుండే పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించవలసి రావడం "దురదృష్టకర"మని ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరే వ్యాఖ్యానించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్వహణ బాధ్యతను తీసుకొని పార్టీ లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ పరిణామాలకు అన్ని రాజకీయ పక్షాలపై బాధ్యత కలదని పి. ఎస్. పి. నాయకుడు అన్నారు.

## "బెంగాల్ ప్రజలకు విజయం"

హైదరాబాద్, ఫిబ్రవరి 21— రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం బెంగాల్ ప్రజలకు పునర్విజయమని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పీలం రాజశేఖరరెడ్డి నిన్న వ్యాఖ్యానించారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టారని, అక్కడ తక్షణమే ఎన్నికలు జరగాలని మరొక కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ రాజహుదూరిగౌడ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఎదని మంచి శ్రీ ధర్మవీరను తొలగించాలని కూడా ఆయన సూచించారు.

## ప్రధానికి 15 మంది పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తి

త్వరలో మధ్యంతరం ఎన్నికలు జరిపించడం ద్వారా గత కొద్ది మాసాలుగా రాష్ట్రంలో జరిగిన పరిణామాలపై పశ్చిమ బెంగాల్ ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తిచేస్తూ 15మంది ఎం.పి.లు నిన్న ఒక లేఖ వ్రాశారు.

రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినట్లు ప్రకటన వెలువడిన గంటలోనే ఈ లేఖను విడుదల చేశారు.

ఈ ఏడాది ఫిబ్రవరి ప్రారంభమయ్యేలోపుగానే ఎన్నికలు జరపాలని వారు కోరారు. ఆ లేఖపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు మధులిమయే (ఎస్.ఎస్.పి.) ఎ. కె. గోపాలన్ (అతివాద కమ్యూనిస్టు) హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు), త్రిదిబ్ చౌధురి (ఆర్.ఎస్.పి.), డి కె ఖంతే (పి. కె. డి.), మహమ్మదీ ఇస్మాయిల్ (ముస్లిమ్ లీగ్) ఎంపీలు వున్నారు.

## వివిధ శాఖాధిపతులతో ధర్మవీర చర్చలు

రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర నేడు ప్రభుత్వంలోని వివిధ శాఖల కార్యదర్శులను కలుసుకొని రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలపై చర్చలు జరుపుతారు.

మోస మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన ట్రంట్ కార్మికులకు శిక్షలు తప్పించడాన్ని గురించి, 144వ సెక్షన్ ఉత్తర్వులను గురించి ఆహార పరిస్థితిని గురించి శ్రీ ధర్మవీర చర్చలు జరపగలరని అనుమానిస్తున్నారు.

## ఆందోళన పరమణకు యునైటెడ్ ఫ్రంట్ నిర్ణయం

కలకత్తా, ఫిబ్రవరి 21 — పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన నిన్న సమావేశమయి ఆందోళన ఉధృతమాన్ని పరిమిస్తూ తీర్మానించింది.

రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం దృష్ట్యా ఈ నిర్ణయం గైకొన్నారు.

భాషాందోళనను విరమించి తిరిగి తరగతులకు హాజరుకావాలని విద్యార్థులకు తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుడు పైరేలెట్ కెంగ్రాన్ సర్వేసులు ప్రారంభమైన సమయంలో విజ్ఞప్తి చేసింది.

# సాధ్యమైనంత త్వరలో మధ్యంతర ఎన్నికలు

## రాష్ట్రపతికి శ్రీ అజయ్ ముఖర్జీ అభ్యర్థన

కలకత్తా, ఫిబ్రవరి 21 — పశ్చిమ బెంగాల్‌లో "సాధ్యమైనంత త్వరలో మధ్యంతర ఎన్నికలు జరపాలని యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ నేడు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను కోరారు.

యునైటెడ్ ఫ్రంట్ తరపున రాష్ట్రపతికి అందజేసిన లేఖలో ఆయన ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"రాష్ట్రపతి పాలనను తాత్కాలికంగా ప్రవేశపెట్టడం పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితికి పరిష్కారం. ఈ చర్య తాత్కాలిక ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఎన్నికలకుగల అవకాశాలను పరిశీలించవలసివుంది. అయితే దురదృష్టవశాత్తు అసెంబ్లీని రద్దుచేశారు. తత్ఫలితంగా సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్య ప్రజల తీర్పును తీసుకోవడం ఒక్కటే

"ఈలోపుగా ఘటనాపరిధిలోని ఘోరమంత్రివర్గం భర్తరఫ్ చేసిన పౌర స్వేచ్ఛను పునరుద్ధరించవలసినదిగా ట్రంట్ తరపున నేను కోరుతున్నాను. 144 వ సెక్షన్‌ను ఉపసంహరించాలి."

## ప్రతిపక్ష నాయకులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21— కేంద్రమంత్రి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న వివిధ పక్షాల పార్లమెంటు సభ్యులతో సంప్రతింపులు జరిపారు.

ప్రతిపక్ష నాయకులతోపాటు గుజరాత్ సభ్యులు కూడా ఆమెను కలుసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి కూడా ప్రత్యేకంగా జరిగిన ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ మధులిమయే మాత్రం ప్రధానితో సంప్రతింపులు జరుపడానికి నిరాకరించారు.

## కలకత్తా నుంచి రాష్ట్రపతి ఢిల్లీ పయనం

కలకత్తా ఫిబ్రవరి 21— కలకత్తాలో ఒక రోజు గడిపిన తర్వాత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడి నుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఆయనకు విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ ధర్మవీర, కలకత్తా మేయర్ శ్రీ గోపాల్ దే, అమృత బజార్ పత్రిక ఎడిటర్ శ్రీ తుషార్ కాంతి ఘోషల్ వీడ్కోలు చెప్పారు.

అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ రాజభవన్‌లో రాష్ట్రపతి కలుసుకొని 20 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

ఇండియా, బంగ్లాదేశ్ మధ్య ఫిబ్రవరి 19వ తేదీన వరసగా రేడియో టెలిఫోన్ సర్వీసులు ప్రారంభమైనట్లు న్యూఢిల్లీ వార్త.

# బియ్యం ధరల స్థిరీకరణ

## కొలక్రమేణా సాధ్యపడగలదని అసెంబ్లీలో సివిల్ సప్లయిల మంత్రి ఆశాభావం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 21—

రాష్ట్రంలోని ఆరు మండలాలలో బియ్యం స్వేచ్ఛా రవాణా జరుగుతున్నందు వల్ల ధరలు స్థిరంగా వుండగలవన్న విశ్వాసాన్ని రాష్ట్ర సివిల్ సప్లయిల మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలోను, చిన్న పట్టణాలలోను బియ్యం ధరలు పెరుగుదలపై కాంగ్రెసు సభ్యులతోసహా పలువురు సభ్యులు చేసిన విమర్శలకు మంత్రి సమాధానం చెబుతూ పైవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

బియ్యం సరఫరా, రవాణా ధాన్యాలను దృష్టిలో వుంచుకొని అప్పుడప్పుడు ధరలను పెంచవలసి వస్తున్నదని మంత్రి సమర్థించారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ మాలే వెంకట నారాయణ, శ్రీ ప్రగడ కోటయ్య గారలు అడిగిన ప్రధాన ప్రశ్నపై వచ్చిన పెక్కు అనుబంధ ప్రశ్నలకు శ్రీ వి. బి. రాజు సమాధానం చెబుతూ ఓపెన్ మార్కెటింగ్ సభ్యులను కోరారు. బ్లాకులలో బియ్యం స్వేచ్ఛా రవాణా పరిమితంగా కాలక్రమేణా ధరలు సర్దుబాటు కాగలవని తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

బియ్యం విక్రయంలో బ్లాక్ మార్కెటింగు గురించి సభ్యులు ఫిర్యాదు చేయగా రేషనింగ్ అమలులో లేని ప్రాంతాలలో స్వేచ్ఛగా బియ్యం విక్రయిస్తున్నందువల్ల బ్లాక్ మార్కెటింగు సమస్యే లేదని ఆయన అన్నారు. ఎవరికి మార్కెట్టులోనే. వుంటున్నదని ఆయన అన్నారు.

రేషనింగ్ అమలులో లేని ప్రాంతాలలో ప్రభుత్వం ధరలు నిర్ణయించనందువల్ల బ్లాక్ మార్కెటింగు అనేదేమీ లేదని శ్రీ వి. బి. రాజు వివరించారు.

పారిశ్రామిక ప్రాంతమైన బీహార్‌లో బియ్యం ధర కిలో 1.25 నుంచి 1.50 పైసలవరకు కలదని శ్రీ ప్రగడ కోటయ్య ఫిర్యాదు చేయగా, ధరలను క్రమబద్ధం చేయడానికి తగు చర్యలు గైకొనగలనని మంత్రి చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ చింతపండు, మిరప కాయల ధరలు తగ్గుతున్నవని అన్నారు. ఉత్పత్తిదారులనుంచి మిర్చి కొనగోలు చేయడానికి ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ అంగీకరించి దని ఆయన చెప్పారు. వంట దారపై పాక్షికంగా కంట్రోల్ ఎత్తివేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సంతృప్తికరంగా లేదని ఆయన అన్నారు.

రాష్ట్రం కోటాలో విధించిన కోతను రద్దు చేయడానికి కేంద్రం సుముఖంగా లేనందు వల్ల నగరంలో నిబంధనారహిత హోల్డర్సుకు కోటాలో కోతను రద్దుచేయడం సాధ్యం కాదని శ్రీ వి. బి. రాజు వెల్లడించారు.

## రైతుల నుంచి ధాన్యం లెవి

### అసెంబ్లీలో శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, ఫిబ్రవరి 21 — నందలు చెప్పిన్న కారణంగా భూమిశిస్తు రెమిషన్ మంజూరు చేయబడిన రైతుల నుంచి ధాన్యం లెవీ సేకరించవలదని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు ఆహారమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు రాష్ట్ర అసెంబ్లీలో స్పష్టం చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో కొన్ని గ్రామాలలో లెవీకింద ధాన్యం సేకరణకు రైతులను అధికారులు బాధలకు గురిచేస్తున్నట్లు ఏరా దు చేసిన ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ కె. బుచ్చిరాయుడు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటన చేయడం జరిగింది. అనేక పెట్ట తాలూకా గ్రామాలలో ఎంతటి దెబ్బతిన్నవని, అందువల్ల ధాన్యం లెవీ ఉత్పత్తిచేసిన వారిని మినహాయించాలని ఆయన కోరారు.

వాయిదా తీర్మానాన్ని స్పీకర్ క్రోసూరి వుపసంహరించారు.

## అమృత బజార్ పత్రికకు ప్రధాని ఇందిర సందేశం

కలకత్తా, ఫిబ్రవరి 21 — రాజధానిలో నేడు భారంవల్ల అమృత్ బజార్ పత్రిక శత జయంత్యుత్సవాలకు హాజరుకాలేకపోయినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విచారం వెలిబుచ్చుతూ ఒక సందేశం పంపారు.

## అల్లునికి అత్త తెచ్చిన చిక్కు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 — ఉత్తర ప్రదేశ్ గ్రామవాసి ఒకడు గిల్టిదిమ్కిలో పడ్డాడు. తన అత్తను జీవితపర్యంతం పోషించడమా, లేక అమెకు ఏటా మామ వద్ద చెల్లించడమా అన్న విషయంపై అతడు సందేహమనస్కుడై ఉన్నాడు. అతడు మనువరి ఇవ్వాలంటే ఏడు మణుగుల ధాన్యం, మూడు చీరెలు, రెండు జాకెట్లు, 24 రూపాయల రొక్కం పెట్టాలి.

ఆ వ్యక్తి పేరు శ్రీ పరశవాత్ ఉపాధ్యాయ. అతనిది బహోర్ అను ఒక గ్రామం.

అత్త మూర్తిదేవి అల్లునిపై దావా వేసింది. 1959లో తన కుమార్తెను పెండ్లి చేసుకొన్నప్పుడు తనకు అల్లునికి మధ్య ఒప్పందం జరిగినదని దాని మీద సంతకాలుకూడా జరిగాయని, ఆ ఒప్పందపత్రం ప్రకారం తనను పోషించవలసి వున్నదని, కాని అల్లుడు ఇంటి నుంచివెడిం గొట్టాడని, అందుచేత నష్టపరిహారం చెల్లించాలని అత్త కోరింది.

ఘాజియాబాద్ జిల్లా జడీదాపాను అంగీకరించారు. శ్రీ ఉపాధ్యాయ పెండ్లిఖర్చుల దాన్ని గౌరవించి, అత్తను పోషించాలని ఆదేశించారు. అత్తను పోషించాలని ఆదేశించారు. హైకోర్టు కూడా దాన్ని కొనసాగించింది. మొన్న సుప్రీంకోర్టు ఇరువురి అల్పమైన విషయమన్న కారణంపై ఈ వ్యవహారాన్ని చేపట్టడానికి నిరాకరించింది.

# దేశానికి ప్రమాదకరమైన మత సంబంధమైన అల్లర్లు

## రాజ్యసభలో పలువురు సభ్యుల ఆందోళన

### ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని హోంమంత్రి హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

దేశంలో ఇటీవల తలెత్తిన మతసంబంధమైన అల్లర్లపట్ల రాజ్యసభలో నేడు పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. హోం మంత్రి శ్రీ చవాన్ కూడా వారితో ఏకీభవించారు.

ఎరిపాలనా సంబంధమైన చర్యలు ఏవి తగినా వున్నప్పటికీ, ప్రజాభిప్రాయాన్ని జాగ్రత్తగా గమనించాలని శ్రీ చవాన్ అన్నారు.

గత సంవత్సరం రాంచీలో పెద్దఎత్తున జరిగిన మత సంబంధమైన అల్లర్లకు దోహదం చేసిన కారణాల గురించి పరిశీలించడానికి విచారణ సంఘాన్ని నియమించడంవల్ల పరిస్థితి కొంత మెరుగైనదని ఆయన అన్నారు. రాంచీ అల్లర్లకు సంబంధించిన సాక్ష్యాలను మార్చి 20 వ తేదీనుంచి సేకరించాలని ఈ సంఘం సంకల్పించింది.

మత సంబంధమైన అల్లర్లకు "ఉన్నత అధికారులు" ప్రోత్సహిస్తున్నవిషయం నిజమేనా అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించగా, ఎవరైనా అధికారి గురించి ఇటువంటి సమాచారాన్ని ఏ సభ్యుడైనా తెలిపిన పక్షంలో తప్పకుండా విచారణ జరిపించి, అది నిజమైతే వారిపై తగిన చర్యలు గైకొనగలనని హోంమంత్రి శ్రీ చవాన్ హామీనిచ్చారు.

మతాతీత సిద్ధాంతానికి ప్రమాదకరంగా పరిణమించిన మత సంబంధమైన అల్లర్లను అణచివేయడానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలను గురించి శ్రీ హెచ్.సి. మాథుర్ ప్రశ్నించారు. "పశ్చిమ ప్రకారం నిర్వహించిన ఈ అల్లర్ల వెనుక కొన్ని పార్టీల ప్రోద్బలమున్న విషయం నిజమేనా అని కూడా శ్రీ మాథుర్ ప్రశ్నించారు.

అల్లర్లకు దోహదం చేసిన కారణాల గురించి పరిశీలన జరపడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించినదని, ఇంతేకాకుండా కొంత భద్రతల పరిరక్షణ విషయమై రాష్ట్రప్రభుత్వాలతో కేంద్ర సంప్రతింపులు జరుపుతున్నదని శ్రీ చవాన్ తెలియజేశారు.

## రష్యాచే రెండు కాస్మాస్ ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 21— సోవియట్ యూనియన్ నిన్న రెండు కాస్మాస్ ఉపగ్రహాలను ప్రయోగించింది.

ఈ రెండు ఉపగ్రహాలలో ఒకటి 91 నిమిషాల 30 సెకండ్లు ఒకసారి చొప్పున రెండవది 100 నిమిషాల 24 సెకండ్లకు ఒక సారి చొప్పున భూప్రదక్షిణాలు చేస్తున్నాయి.

వీటి వివరించారు కొనసాగుతూ శ్రీ చవాన్ ప్రతిపాదించారు.

మంత్రులు, చీఫ్‌విప్, డిప్యూటీ స్పీకర్ తటస్థంగా వుండగా, తక్కువ సభ్యులు ఈ తీర్మానాన్ని సభాహక్కుల సంఘానికి నివేదించాలని కోరుతూ అందుకు అనుగుణంగా ఓటుచేశారు.

ఇవన్నీ ఎలెక్షన్ పిటిషన్ సభాహక్కుల సంఘానికి నివేదించిన తీర్మానాలలో ఇవి మూడవవి.

## బిహార్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై హక్కుల తీర్మానం

### అసెంబ్లీలో తీవ్ర వాగ్వివాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21— బిహార్ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా నిజామాబాద్‌కు చెందిన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరైన ఇందిరేందేంటి సభ్యుడు శ్రీ కిషన్ రెడ్డి ప్రతిపాదించిన సభా హక్కుల తీర్మానంపై నిన్న అసెంబ్లీలో 15 నిమిషాల సేపు తీవ్ర వాగ్వివాదం జరిగింది. తరువాత ఆ తీర్మానాన్ని సభాహక్కుల సంఘానికి సభ అప్పగించింది.

ఈ తీర్మానంపై నిన్న సభలో తర్జన ప్రారంభం కాగానే, ముఖ్యమంత్రి లేచి ఆ సబ్ ఇన్‌స్పెక్టరుపై ప్రభుత్వం విచారణ జరిపించినదని, సబ్ ఇన్‌స్పెక్టర్ వివరాలు తెలిసిన వ్యక్తిగా ఆ విచారణలో పిల్లలైనదని తెలియజేశారు.

దానితో ఆగ్రహావేశులైన ప్రతిపక్ష సభ్యులు తీవ్ర వాగ్వివాదానికి దిగారు. శ్రీయుతులు లక్ష్మన్న, వాసిలాల, రత్నసభాపతి, ఎం. మాధవరావులతోపాటు పలువురు దానిపై తీవ్రంగా వాగ్వివాదం జరిపారు.

తొలుత శ్రీ కిషన్ రెడ్డి ఆ సంఘటన విషయమై వివరించారు. ఒక అడ్వొకేట్ తీసుకొని తాను పోలీస్ స్టేషనుకు వెళ్ళగా "ఇది గుండిదాస్ కాదు, ఉపన్యాసాలు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్ మా ఎం. ఎల్. ఏ లకు వదిలేదు పోరే" అని సేవన్ అఫీసర్ అన్నారని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు.

అడ్వొకేట్ కూడా సభ్యుని వాదనకు విరుద్ధంగా సాక్ష్యంచెప్పారని, ఎమ్.ఎల్.ఏని ఆ సబ్-ఇన్‌స్పెక్టరు సాదరంగా ఆహ్వానించి, అడ్వొకేట్ చేసిన ఫిర్యాదు విషయమై విచారణ జరిపించగలనని తానన సభ్యునికి వాగ్దానం చేశారని. ఈ విషయం డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ జరిపిన విచారణలో వెల్లడైనదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఎది నిమిషాలసేపు తీవ్రంగా వాగ్వివాదం జరిగిన పిమ్మట సబ్ ఇన్‌స్పెక్టరీ సభాహక్కులను తుల్లంఘించి మాట్లాడారనడానికి ఆధారాలున్నవని, తానసభ్యుని ప్రకటనను సభ గౌరవించాలని ప్రతిపక్షసభ్యులు విజ్ఞప్తి చేశారు.

తీవ్ర వాగ్వివాదం జరిగిన పిమ్మట ఈ తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టగలనని స్పీకర్ చెప్పారు.

ఈ తీర్మానాన్ని సభాహక్కుల సంఘానికి సభ అప్పగించింది.

## మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

### పిలేకరుల బహిష్కరణ

భోపాల్, ఫిబ్రవరి 21— మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశానికి పత్రికా విలేకరులు ఎవ్వరూ వెళ్ళకపోవడంవల్ల నిన్న సభ కార్యక్రమాలు ఆలస్యమైనట్లు చేశారు.

కేంద్రప్రభుత్వోద్యోగులతో సమానంగా తమ కరవు భత్యాన్ని కూడా పెంచాలని కోరుతూ నిన్నటి నుంచి అయిదు రోజులపాటు నిరసన ప్రదర్శనలు జరపాలని రాష్ట్ర ఎన్.జి.ఓ.లు నిర్ణయించుకొన్నారు. దానికి మద్దతుగా పత్రికా విలేకరులు కూడా అసెంబ్లీకి హాజరుకాలేదు.

పర్యేమ నిబంధనలను అమలుజరపకుండాఉండడం ఎంతో కాలం సాధ్యంకాదని ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వం ఉద్యోగులను హెచ్చరించింది. కనీసం ప్రభుత్వం మంజూరుకు ప్రభుత్వం అంగీకరించినదని. ఆ సమస్యను అధికారులు, అనధికారులు, ఉద్యోగుల ప్రతినిధులు సభ్యులుగాగల 14 మంది సభ్యుల కమిటీకి నివేదించడానికి నిర్ణయించినదని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంటోంది

## టోక్యోలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

### విద్యార్థులతో సంఘర్షణలో అయిదుగురు పోలీసులకు గాయాలు

టోక్యో, ఫిబ్రవరి 21— ఇక్కడి అమెరికా ఆస్పత్రి విరోధించడానికి వినసనగా విద్యార్థులు ప్రదర్శనలు జరిపిన సందర్భంలో జరిగిన సంఘర్షణలో అయిదుగురు పోలీసులు గాయపడినారు.

ఆ ఆస్పత్రిని వియత్నాం దుర్రాక్రమణలో గాయపడిన అమెరికన్ల చికిత్సకు వినియోగించగలరని వీ కొన్నారు. సుమారు 250 మంది విద్యార్థులు ప్రదర్శనలు చేశారు.

వీరితో దాదాపు 1700 మంది సోవియట్లు. కమ్యూనిస్టు, కార్మిక సంఘాల వారు చేరారు.

కాటనూనెను పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలను గురించి నిపుణులు పరిశీలిస్తున్నట్లు కొంటలో వార్త.

# దక్షిణ వియత్నాం బౌద్ధ నాయకుని అరెస్టు

## భద్రతా కారణాలదృష్ట్యా అధికారుల చర్య

### హనోయ్ చుట్టుపక్కల విమానాశ్రయాలు, రాడార్ కేంద్రాలపై అమెరికా విమానాల దాడి

సైగాన్, ఫిబ్రవరి 21—

దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1966లో జరిగిన పోరాటానికి నాయకత్వం వహించిన బౌద్ధ నాయకుడు థిచ్ ట్రి ఖ్వాంగ్‌ను నేడిక్కడ పోలీసులు అరెస్టుచేశారు.

"భద్రతా కారణాల దృష్ట్యా తన సంపత్తరాల బౌద్ధ విజ్ఞప్తిని అరెస్టు చేసినట్లు ప్రభుత్వ వర్గాలందు వివరించాయి.

1966 ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విపుల పోరాటానికి నాయకత్వం వహించిన ఈ బౌద్ధ విజ్ఞప్తిని సైగాన్‌లో తాత్కాలికంగా కస్టడీలోకి తీసుకొన్నట్టు పోలీసు వర్గాలవారు చెప్పారు.

దక్షిణ వియత్నాంలో అమెరికన్లు ఉనికికి వ్యతిరేకంగా ఆయన లేగడ ఉద్యమాన నడిపారు. థియట్కాంగ్ గెరిలాలతోసహా తటస్థ మిత్రశక్తి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయాలని కూడా ఆయన కోరారు.

## హనోయ్ సమీపాన విమానాశ్రయంపై అమెరికా బాంబింగ్

అమెరికా విమానాలు మొన్న ఉత్తర వియత్నాం చుట్టుపక్కలగల విమానాశ్రయాలపైన, రాడార్ కేంద్రాలపైన దాడి చేసినవి.

హనోయ్‌కి 18 మైళ్ళ దూరంలో గల పూయెన్ విమానాశ్రయంపై ప్రధానంగా దాడులు జరిగినట్లు సైనిక ప్రతినిధి తెలియచేశారు.

## వియత్కాంగ్ విజయాలు: హనోయ్ పత్రిక వివరణ

హాంకాంగ్ ఫిబ్రవరి 21— దక్షిణ వియత్నాంలోని కొద్ది ప్రాంతాలు మాత్రమే అమెరికా, దాని మిత్ర రాజ్యాల స్వాధీనంలో వున్నట్లు హనోయ్ దినపత్రిక హనోడాన్ పేర్కొన్నది.

దాని బలం నానాటికి సడలిపోతున్నదని కూడా ఆ పత్రిక తెలియజేసింది.

పట్టణాలకు సమీపంలో వున్న గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ భాగం విముక్తి అయినవని, పెక్కు పట్టణాలు ప్రజాపాలన క్రిందకు వచ్చాయని ఆ పత్రిక వెల్లడించింది.

అమెరికా, దాని మిత్ర రాజ్యాలసేనలు నిన్న సైగాన్‌కు మూడువైపుల పోరాడుతున్నవి. చోలాన్‌పై వియత్నాం యుద్ధ కేంద్రం సంపూర్ణ ఎనిసట్టు తెలిపేశారు.

## మహాడు నగరాలలో విధ్వంసం

కమ్బోడియా రాజధాని నోమ్ పెన్ నగరంలో పోరాటం జరుగుతున్నది. వియత్నాంగ్ గెరిల్లాలు పదుపగా పెద్ద ఎత్తున దాడులు చేశారు.

జనవరి 29న ఎదు దాడులు ప్రారంభమైనప్పటి నుంచి 33 ఏండ్లమంది కమ్యూనిస్టులు మరణించినట్లు ప్రభుత్వోద్యోగులు తెలియజేశారు.

హ్యూ నగరంలోకి ప్రవేశించడానికి అమెరికా మరైన తీవ్రయత్నం చేస్తున్నారు. పూతోను తూర్పుగా రెండుమైళ్ళ దూరంలో తొలిగా పోరాటం ప్రజ్వరిల్లినట్లు తెలుస్తున్నది.

ఫాన్ థియట్ వద్ద అమెరికన్ పారాట్రూపర్లు వియత్నాం సైనికులతో కలసి వియత్కాంగ్‌దళాలను తరిమివేశాయి.

రెండు రోజులక్రితం వియత్కాంగ్ దళాలు ఆక్రమించిన అన్నత్రి విన్నుపదయం ఎదురొండు గంటలకు తరిగి దక్షిణ వియత్నాం సైనికులు ఆక్రమించుకొన్నారు.

## బ్రిటిష్ పత్రికల వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 21— వియత్నాంలో పోరాటం అమెరికాకు అనుకూలంగా లేదని బ్రిటిష్ వార్తాపత్రికలు నిన్న పేర్కొన్నవి.

హ్యూ నుంచి "లండన్ టైమ్స్" పత్రిక విలేకరి ఒక వార్త పంపుతూ, పోరాటం అమెరికన్లకు ప్రమాదకరంగా వున్నదని పేర్కొన్నారు.

కేరళ అసెంబ్లీలో ఆహారమంత్రిణి శ్రీమతి కె. ఆర్. గౌరి, ఫిబ్రవరి 20 వ తేదీన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1967 ఫిబ్రవరి నుంచి 1968 జనవరి వరకు రాష్ట్రానికి కేటాయించిన బియ్యంకంటె దాదాపు 180 వేల టన్నులను తక్కువగా తున్నట్లు, చోలాన్ పై వియత్నాం యుద్ధ కేంద్రం సంపూర్ణ ఎనిసట్టు తెలి జేశారు.


## వర్గీకృత ప్రకటన

కనబడుటలేదు

మా తల్లిగారు జంగాల వాగిరత్నం 21.11.67 తేదీ నుంచి కనబడుటలేదు. ఆమె వయస్సు 55 సంవత్సరములు. వైశ్యులము, నలుపు వర్ణముగా వుండును. మా తల్లిగారి జాడ తెలిసినవారు ఈ క్రింది చిరునామాకు తెలిసిన తగిన పారితోషికము యివ్వగలము.

జంగాల లక్ష్మీనారాయణ
7/113 గొడుగుపేట, మచిలీపట్టణము.

## స్వేచ్ఛా వ్యాపార మండలం కాండ్ల

పారిశ్రామిక వాడలో వున్న అనుకూలాలతో పాటు కాండ్ల స్వేచ్ఛా వ్యాపార మండలంలో

ఎగుమతి పరిశ్రమలకు మరెన్నో వసతులు లభిస్తాయి.

FREE TRADE ZONE KANDLA

* యంత్రాలకు విడి భాగాలకు, ముడి పదార్థాలకు దిగుమతి సుంకం మినహాయింపబడుతుంది.
* ఎగుమతి చేసే వస్తువులకు, వాటి తయారీకి ఉపయోగపడే వస్తువులకు ఎక్సయిజు సుంకం మినహాయింపు వుంటుంది.
* కాండ్ల స్వేచ్ఛా వ్యాపార మండలంనుండి ఎగుమతులకు రవాణా రూపంలో సహాయ ముంటుంది. భారతదేశంలో ఇతర ప్రాంతాలలో రిజిష్టరు ఎగుమతిదారులకు దిగుమతి విధానం క్రింద దిగుమతి లైసెన్సులు లభించినట్లే. ఈ మండలంలోని ఎగుమతి దారులకు కూడా దిగుమతి లైసెన్సులు లభిస్తాయి.
* ముడి పదార్థములు, యంత్ర భాగాలను, విడి భాగాలను దిగుమతిచేసుకోవటానికి, అడ్వాన్సు దిగుమతి లైసెన్సులు లభిస్తాయి.
* అద్దె వసయంలో తక్కువ మీదటగల సంవత్సరానికి 50 శాతం తగ్గింపువుంటుంది. అభివృద్ధి చెందిన ప్లాట్లు 30 ఏళ్ళ గడువుతో అద్దెకు ఇవ్వబడుతాయి.

తయారయిన షెడ్లు చిన్న తరహా పరిశ్రమలకు సంవత్సరం అద్దెకు ఇవ్వబడుతాయి.

న్యాయమైన ధరలకు విద్యుత్ శక్తి పరపరా కార్యాలయంలో సులభమైన రీతులు. మంచి త్రాగునీటి వసతులు మొదలగు సౌకర్యాలు వుంటాయి.

* ఎగుమతులు అప్పుడే మొదలయ్యాయి. పారిశ్రామిక నిర్మాణము జరుగుతున్నది.

ఇతర వివరాలు ఈ క్రింది అడ్రసునుండి పొందండి.

అడ్మినిస్ట్రేటరు, కాండ్ల ఫ్రీ ట్రేడ్ జోన్,
పి. ఓ. కాండ్ల ఫ్రీ ట్రేడ్ జోన్, గాంధీ ధామ్ (గుజరాత్)



వాణిజ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము

DAVP 67/445



## కావలి మునిసిపాలిటీ
(నెల్లూరు జిల్లా)
## వేలం నోటీస

## శ్రీ పట్నాయక్ శిల్పాలు, చిత్రాలు

### బందరులో ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 21 — స్థానిక అభ్యుదయ సమితి ఆధ్వర్యాన పురపాలక మందిరంలో ఏర్పాటుచేసిన శ్రీ సి. ఎస్. ఎన్. పట్నాయక్ చిత్రకళా ప్రదర్శనను జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భావనుల కుటుంబరావు మొన్న ప్రారంభోత్సవం కావిస్తూ, విద్యార్థులలో చిత్రకళా వికాసము కలిగించే బాధ్యతను ఉపాధ్యాయులు పరిగా స్వీకరించవలెనన్నారు.

హిందు కళాశాల అధ్యాపకులు శ్రీ వి. వి. బోట్ పే శిల్పకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం కావిస్తూ శ్రీ సి. ఎస్. ఎన్. పట్నాయక్ చిత్ర, శిల్పకళల ప్రాశస్త్యాన్ని వివరించారు.

కార్యదర్శి శ్రీ అంక సూర్యనారాయణ కర్మ తొలుత స్వాగతం పలికారు. చివరలో శ్రీ ఎన్. రామానుజాదాస్యుడు వందన సమర్పణం కావించారు.

రెండు రోజులపాటు ఉచిత ప్రవేశాలతో ఈ శిల్ప, చిత్రకళా ప్రదర్శన జరిగినది.

## రోటరీ క్లబ్బులో కవితా గానం

బందరు, ఫిబ్రవరి 21 — స్థానిక రోటరీ క్లబ్బు సభ్యుల సమావేశం ప్రెసిడెంటు శ్రీ గుడిపాడ వెంకటగున్నయ్యచెట్టి అధ్యక్షతన మొన్న జరిగినది. సంయుక్త కార్యదర్శి శ్రీ అడిపా రాంజీరావునాయుడు స్వాగతం పలికారు. "త్రివేణి" సంపాదకులు శ్రీ భావరాజు నరసింహారావు స్వీయ కవితలను వినిపించారు. శ్రీ నరసింహారావును శ్రీతురగా వెంకటరావు పరిచయం కావించారు.

శ్రీ కలమలశెట్టి లక్ష్మీనర్సయ్యనాయుడు జన్మదినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా ఎందు చేశారు. శ్రీ కె. నారాయణరావు వందన సమర్పణం కావించారు.

## దోమల బాధ

బందరు, ఫిబ్రవరి 21 — ఇక్కడ గత కొంత రోజులుగా దోమల బాధ విపరీతంగా వున్నది. పట్టణంలో మురుగు పేరుకుపోవటంవల్ల దుర్వాసన రేకెత్తి దోమల సంఖ్య పెరిగి ప్రజలను బాధిస్తున్నాయి. ఇటీవలి రోజు రాత్రి ఈగ్రుల్లవల్ల కూడా దోమలసంఖ్య పెరిగినది. రాత్రి పగళ్లు సంఖ్యం లేక నిద్రలేకుండా చేస్తున్నాయి. దోమ కాటువల్ల రోగాలు, అతిసార అంటు వ్యాధులు పట్టణంలో అక్కడక్కడా కానవస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో మురుగు కాలువలలో నీరు కట్టుకొని రోడ్లమీద ప్రవహిస్తున్నాయి. మురుగు కాలువలలో పూడిక తీయడం, నుందు జాగ్రత్తగా అధికంగా జరగవలసిన దోమల బాధ, దుర్వాసన నివారణ కానక భావిస్తున్నారు.

## జూదరుల అరెస్టు

బందరు, ఫిబ్రవరి 21 — బందరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వకీల్ అహమ్మద్ రాజీవ్ సన్ పేట పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎన్. రెడ్డి సహాయంతో పెడనలోని రింగు జూదగృహాలపై దాడిచేసి రెండువందల రూపాయలను స్వాధీనపరచుకొని 18 మంది జూదరులను అరెస్టు చేశారు.

బందరు తమ్మనగిరి పేటలోని వ్యభిచార గృహాలపై దాడిచేసి ఏడు మంది వ్యభిచారిణులను అరెస్టు చేసి కేసులు నమోదుచేయగా ఒక్కొక్కరికి అయిదు రూపాయల జరిమానా విధించారు.

## శైవ మహాసభలు

బందరు, ఫిబ్రవరి 21 — కృష్ణా జిల్లా ఏమిడిముక్కల పార్వతీశ్వరస్వామి దేవాలయంలో ప్రథమ శైవ మహాసభ జరిగినది. శైవమత వివరములను వివరిస్తూ శ్రీయుతులు కొగంటి దుర్గామల్లేశ్వరులు, ఇవటూరి సానందరాధ్యులు, కొగంటి నారాయణరావు, మల్లిపుంట్ల శ్యామలాదిత్యశర్మ, ఇవటూరి పిచ్చేశలింగం తదితులు, దండమూడి సీతయ్యశాస్త్రి ప్రసంగించారు. వక్తలకు శ్రీ ముదిగొండ రామలింగశర్మ అధ్యక్షత వహించారు. శ్రీమతులు ఇవటూరి జయ, నాగరాజ, వసుమాంబ ప్రార్థనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

శైవ మహాపీఠం భవన నిర్మాణానికి శ్రీ ఇవటూరి వారు దాతృత్వంతో మూడువేల రూపాయలు విరాళంగా ప్రకటించారు.

## బందరు — నాగాయలంక బస్సుల రాకపోకలు

బందరు, ఫిబ్రవరి 21 — స్థానిక చింతగుంటవాలెం వద్ద వంతెన కూలిపోయిన కారణంగా పెడనలం నుంచి బందరు నుంచి నాగాయలంక వెళ్లే బస్సులు కూడి పూడ మీదుగా చుట్టు తిరిగి రూపాయి అదనపు చార్జీతో గంట అదనపు ప్రయాణంలో ప్రజలు దాటుకు లోనయ్యారు.

కూలిపోయిన వంతెన ప్రక్కనే తూములతో వంతెనను నిర్మించి బందరు వాహనాలు దాటడ్డ పొలాలమీద బందరును తొలగిస్తే బస్సు ఆర్. టి. సి. అధికారులు బస్సులను నడిపి నిలుకరించిన కారణంగా ముదినేపల్లి మచిలీపట్నం ప్రయాణీకుల నిత్య రాకపోకలమీద ప్రయాణ వ్యాధరాబాదు వెళ్ళు అధికారులతో చర్చలు జరిపి అనుమతి పొందారు.

అంచేత రేపటి నుంచి బందరు నుంచి నాగాయలంక వెళ్ళే బస్సులు మామూలు రూటులో నడవడం ప్రారంభమయి

మదాసు న్యాయమంత్రి శ్రీ ఎస్. సుధాసు ఫిబ్రవరి 9 వ తేదీన [illegible] ఒక ప్రత్యేక సమావేశమై [illegible] ఆరుగురు [illegible] వర్షపు [illegible] తెలియజేశారు.

## శ్రీకాకుళంలో టీచర్ల విరాహార దీక్ష విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21 — కలెక్టరు ఆఫీసు ప్రవేశద్వారం ముందు ఒకటవ తేదీ నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘంవారి ఆధ్వర్యాన జరుగుతున్న విరాహార దీక్ష సత్యాగ్రహాన్ని, ఇరు ఆందోళనను విరమించినట్లు సంఘం కార్యదర్శి శ్రీ మార్పు బాలకృష్ణయ్య నేడొక ప్రకటనలో తెలియచేశారు.

## అధిక భూమిశిస్తుకు రైతుల ప్రతిఘటన

### నూజివీడులో శ్రీ లచ్చన్న పిలుపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, ఫిబ్రవరి 21 — స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో నూజివీడు నియోజకవర్గం స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన 18వ తేదీ సాయంత్రం బహిరంగసభ జరిగినది. శ్రీ లచ్చన్నకు స్వాగతం పలికి సమర్పించారు.

శ్రీ గొడు లచ్చన్న తమ ఉపన్యాసంలో క్రమక్రమంగా ప్రభుత్వం రైతులపిడిగా మారుతున్నదని, పూలూలిస్తే చల్లి చదలేని రైతు ఈ అదనపు భూమిశిస్తు ఏ విధంగా చెల్లించగలడని, ఈ అదనపు భూమిశిస్తు విధానాన్ని తీవ్రంగా ప్రతిఘటించవలెనని చెప్పారు.

శ్రీ రోశయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రస్తుత కత్తిపిడి ధరలను పరిచయవలెనని, ఇది చాల అన్యాయమని, ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని సవరించడానికి ఉద్యమించవలెనని అభ్యర్థించారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ, కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ మండలి వెంకటస్వామి నాయుడు కూడా సభలో పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో 76 ఇండ్లు దగ్ధం

### 30 పుట్ల వడ్లు కూడా బుగ్గిపాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, ఫిబ్రవరి 21 — ఇక్కడకు సుమారు పది మైళ్ళ దూరాన వున్న తిరువూరు తాలూకాకు చెందిన రెడ్డిగూడెంలో మొన్న జరిగిన అగ్నిప్రమాదంలో 76 పూరిండ్లు, పది పశువులు కొట్టాములు, 26 గడ్డివాములు, మూడు వంపుల బస్తాలు వడ్లు, పుట్టెడు అన్నారు. కొంత కలప, వస్తుసామగ్రి దగ్ధమైపోయాయి.

సుమారు రు. 2,500 ల నగదు కాలిపోయినట్టు ఊరి పెదూరు నివేదించగా అగ్నిహోత్రుడు గల అగ్నిపాస్తులకు నష్టం సంభవించినట్టు గ్రామాధికారుల అందనా వల్ల తెలిసింది.

ప్రమాద వార్త తెలియగానే స్థానిక అగ్నిమాపక కేంద్రం వారు వెళ్ళి మంటలను ఆరుపులోకి తెచ్చారు.

త్యాగరులో తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతున్న శాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని, వేదికపై శాసనసభ్యులు శ్రీ జి. రామస్వామిరెడ్డిని చిత్రంలో చూడవచ్చు

## కరీంనగర్ జిల్లాలో బొక్కలవాగుపై రోడ్డువంతెన

### మంత్రి నరసింహారావుచే ప్రారంభోత్సవం

### మంతాని పటణంలో గెస్టుహౌస్ నిర్మాణానికి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు శంకుస్థాపన

కరీంనగర్, ఫిబ్రవరి 21 — మంతాని పటణం వద్ద బొక్కలవాగుపై నిర్మించిన రోడ్డు వంతెనను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

కమ్యూనికేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, వరద కట నిర్మాణంలో మంతాని గ్రామ ప్రజల చిరకాల వాంఛితం నెరవేరినట్టు పేర్కొన్నారు.

మంతాని పటణానికి వరద ప్రమాదం తొలగిపోయిన్నట్టు అయన వివరించారు. నదిపై వరద వచ్చినప్పుడు కూడా బొక్కలవాగుపై నిర్మించిన వంతెనవల్ల రాకపోకలకు ఎటువంటి అవరోధం వుండబోదని అయన చెప్పారు.

మంతాని ప్రజల నమ్మకం నిమిత్తం ఈ రెండు ప్రాజెక్టులకు పూర్తి ప్రోత్సాహమిచ్చిన స్వర్గీయ కళా వెంకటరావుకు ఈ సందర్భంగా అయన కొనియాడి అర్పించారు. పంతెన నిర్మాణ కృషిలో పాల్గొన్న సిబ్బందికి, అధికారులను అయన అభినందించారు.

శ్రీ జె. వి. నరసింగరావు ప్రసంగిస్తూ, ఆర్థికాభివృద్ధి సాధనకు కమ్యూనికేషన్ల అవశ్యకత ఎంతో గా కలదని అన్నారు.

కరీంనగర్ జిల్లాలో 432 మైళ్ళ దూరం గల రోడ్లు వున్నాయని, వాటిలో 215 మైళ్ళ దూరం తారురోడ్లనని తెలిపారు. పంచాయతీ సమితి, గ్రామ పంచాయతీలు సమర్పించిన మెమొరాండాకి సమాధానమిస్తూ, తక్కిన రోడ్లను కూడా తారురోడ్లుగా మార్చడానికి మంత్రి హామీ ఇచ్చారు.

మనేరు నదిపై వంతెన నిర్మాణం పనియ్యి కూడా అయన హామీ ఇచ్చారు. మంతానిపట్ట ఒక గెస్ట్ హౌస్ నిర్మించే విషయాన్ని తగు చర్యలు గైకొనగలమని అయన తెలిపారు.

మంతాని ప్రారంభం అవసరాలను గురించి జిల్లాబోర్డు చైర్మన్ శ్రీ డి. హనుమంతరావు తమ ప్రసంగంలో వివరించారు.

మంతాని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. కిషనరావు, మంతాని గ్రామ పంచాయతీ సర్పంచు శ్రీ జి. రాములు ప్రభృతులు కూడా పాల్గొంటారు.

కరీంనగర్ జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మూలకోటయ్య కూడా సమావేశానికి హాజరయ్యారు.

తరువాత మంతానిలో పి. డబ్ల్యు. డి. గెస్ట్ హౌస్‌కు శ్రీ జె. వి. నరసింగరావు శంకుస్థాపన చేశారు.

## కావలి సమితిలో జిల్లా అభివృద్ధి సంస్థ సమావేశం

కావలి, ఫిబ్రవరి 21 — మొన్న కావలి పంచాయతి సమితి సమావేశ భవనంలో నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సంస్థం వారు జరిపిన సమగ్ర ఎత్తుబడిని దర్శించారు. దర్శనం పూర్వం కావలిలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ బి. నరసారెడ్డి చవిటి భూముల సరమ్యతులు అనుకూలతను వివరించారు. సమితి అధ్యక్షులు శ్రీ వేమిరెడ్డి అప్పారెడ్డి సమితి సభ్యులను పరిచయం చేశారు.

ముంగమూరు సర్పంచ్ శ్రీ యిండుపూరు వెంకారెడ్డి, అన్నగారిపాలెం సర్పంచ్ శ్రీ పి. శేషయ్య నాయుడు, బ్రాహ్మణక్రాక, బుడమగుంటు, పర్యాయపాలెం, మన్నంగిదిన్నె గ్రామాల సర్పంచులు అధికోత్పత్తి సాధనకు తారి అనుభవాలను తెలియచేశారు.

## నరసింగబిల్లిలో శ్రీ ఎం. ఎస్. నాయుడు విగ్రహ ప్రతిష్ఠాపన

పశ్చిమగోదావరి, ఫిబ్రవరి 21 — అనకాపల్లి తాలూకా నరసింగబిల్లిలో ప్రెసిడెంటు శ్రీ త్రిశేషుడు శ్రీ మజ్జి బోడురాజునాయుడు విగ్రహ ప్రతిష్ఠావనోత్సవం ఇటీవల జరిగినది. ఈ సందర్భంగా అయిదు రోజులపాటు ఆటలు, ఏకపాత్ర, నాటక నాటకాల ప్రదర్శనం పోటీలు జరిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపన సభకు శ్రీ పూసపాటి మాధవవర్మ అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. రమణ మూర్తి, శ్రీ పోతురాజునాయుడు సహకార సంస్థ అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. శ్రీ మజ్జి సూర్యనారాయణ, శ్రీ ఎస్. రామరాజు కూడా మాట్లాడారు.

విజయనగరం సెంట్రల్ బ్యాంకు చైర్మన్ శ్రీ ఎస్. వి. ఎస్. ఎల్. రాజు అధ్యక్షతన ప్రసంగం చేశారు.

## 'పద్మశ్రీ' అక్కినేనికి కొత్తగూడెంలో 25 న సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 — 'పద్మశ్రీ' అక్కినేని నాగేశ్వరరావుకు, ఆయన సతీమణి శ్రీమతి అన్నపూర్ణకు 25వ తేదీన ఆంధ్రప్రదేశ్ బొగ్గు గనుల కార్మికుల వసంతోత్సవ సంఘం వారు కొత్తగూడెంలో సన్మానం జరుగుతుంది.

22 వ తేదీనుంచి ఈ సంఘం వారుగు రోజులపాటు సంగీత, నాటక పోటీలను నిర్వహించనున్నది.

25న పోటీల ముగింపు ఉత్సవానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రావుగారు అధ్యక్షత వహిస్తారు. సభలో శ్రీ అక్కినేనికి, ఇంకా కళాకారులకు సన్మానం జరుగుతుంది.

సంగీత నాటక పోటీలలో విజేతలకు శ్రీమతి అన్నపూర్ణ బహుమతి ప్రదానం చేస్తారు.

## ముంగోడు పంచాయతి సమితి బడ్జెట్టు సమావేశం

ముంగోడు, ఫిబ్రవరి 21 — ముంగోడు పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడి పంచాయతి సమితి కార్యాలయంలో జరిగినది. ప్రెసిడెంటు శ్రీ ఇమ్మడి సదిసయ్య అధ్యక్షత వహించారు.

1967-68 సంవత్సరానికి సవరించిన బడ్జెట్టును, 1968-69 సంవత్సరానికి బడ్జెట్టు అంచనాలను సమితి అధ్యక్షులు ప్రవేశపెట్టారు. సవరించబడిన బడ్జెట్టు 14,22,600 ల మేరకు వుండగా 1 బడ్జెట్టు అంచనా రు. 14 38,200 ల మేరకు వున్నది.

## శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ నాయకులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21 — పాత పట్నం తాలూకా కొమ్మువరియావల్లికి చెందిన శ్రీ ఉకలాపు సూర్యనారాయణ నాయుడు తమ 88వ ఏట ఇటీవల కాలధర్మం చెందారు. కాపు కులంలో చాలా పెద్దమనిషిగా, గౌరవ వియుడుగా ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధి పొందారు. గత నాలుగు దశాబ్దాల నుంచి రాజకీయాలతో సంబంధం కలవారు.

వర్షాకిమిడి తాలూకా జమీందారీ రైతు ఉద్యమంలో, ఒరిస్సా రాష్ట్రంలో వర్షాకిమిడి, బరంపురం ప్రాంతాలను చేర్చరాదని చేసిన "అంటి ఎమాల్గమేషన్" ఉద్యమాలలో గిడుగు రామమూర్తి పంతులు, భమిడిపాటి కృష్ణమూర్తి, కన్నెవల్లి సత్యనారాయణతో కలసి జమీందార్లకు ప్రత్యర్థిగా నిలిచి నడిపిన ప్రముఖ నాయకులు

గంజాం జిల్లా బోర్డు సభ్యులు, తాలూకా బోర్డు సభ్యులుగా చాలకాలం పనిచేశారు. అయిన పెద్ద దాతృత్వాలు చేశారు.

ధర్మ నిర్వహణలో, సత్యాన్ని ప్రకటించడంలో ఎక్కడా లేకుండా నిర్భయంగా వ్యవహరించిన దిట్ట అని అయన ప్రసిద్ధిపొందారు.

నాలుగవ తేదీన జరిగిన అయన పెద్దకర్మ నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి సుమారు అయిదు వేల మంది వచ్చారు. అనేకమంది దేశ నాయకులు, మంత్రులు, పెద్దలు తమ సంతాప సందేశాలు పంపారు.

## నెల్లూరు లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ పదవి

### శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 21 — నెల్లూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ పదవి ఎన్నిక నిన్న ఇక్కడ జరిగింది.

నెల్లూరు లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్‌గా శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతవరకు సమితి అధ్యక్షులు శ్రీ వి. సుందరరామిరెడ్డి, నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పులా బలరామిరెడ్డి అయిన పేరుమ్రతిపాదింపగా ఎల్.ఎల్.ఎ. సభ్యుడు శ్రీ గంజిగుంట్ల నారాయణరెడ్డి బలపరచారు.

డి. ఇ. ఓ. శ్రీ ఏ. నా భూషణరావు ఈ ఎన్నికను నిర్వహించారు. మొత్తం 32 మంది సభ్యులలో 23 మంది హాజరయ్యారు.

## గిరిజనులకు భూ పంపిణీలు

### ఆదివాసి సంచార జాతుల సమావేశంలో అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 21 — పిండిరాష్ట్రాలలో గిరిజనులకు, సంచారజాతులకు అరణ్యాలలో ప్రభుత్వం వారికి భూపంపిణీలు ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం చేయాలని, దేశీయ కమిషన్ మాదకద్రవ్యాలను అమలుపరచాలని నిన్న నాయంత్రం ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి విముక్త సంచార జాతుల సంఘం కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ ఎమ్మెలంకంటి రామయ్య తెలియచేశారు.

గిరిజనాభివృద్ధికి వివిధ పేరా సంస్థలను ప్రోత్సహించవలెనని, పిండిరాష్ట్రాల ప్రభుత్వాలు గిరిజనులకు ఇతోధికంగా ధన సహాయం చేస్తున్నాయని, అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయం చేయడం అవసరమని అయిన అన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ తిరువీధుల పాండియ్య ప్రసంగిస్తూ, ఆదివాసి పనిగృహాలు అన్న పేర్లు నడుపుట కాదు. ఆదివాసులచే నిర్వహింపబడని హాస్టళ్ళకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకూడదని అన్నారు.

సహాయ కార్యదర్శి శ్రీ భక్తరాజు కృష్ణమూర్తి మాట్లాడుతూ సంచార జాతుల ఎట్టి ప్రభుత్వం ఏర్పాటుచేసిన తరువాత, వీరికి కేటాయించిన భవనంనుంచి ఇరవై అయిదు శాతం వ్యయపరిశీలనసిద్ధంగా ప్రభుత్వం ఆదేశించడం అభినందించవలసిన విషయమని అన్నారు.

సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా పాంపిక పంపిణీ అధికారి శ్రీ అన్నదానం రామకోటయ్య ప్రత్యేకంగా హాజరయ్యారు.

## తీర్మానాలు

దేశాన్ని బ్రిటిష్‌వారి, అమెరికా సామ్రాజ్యవాదుల పాడుచేసే పనులలో ఆదివాసి విద్యార్థులు, నాయకులు ప్రజలు చేరరాదని తీర్మానించారు.

ఆదివాసి కొండను ముఖ్యమంత్రి అధీనంలోనే వుంచాలని మరొక తీర్మానంలో కోరారు.

పల్లపు ఆదివాసులకు, దేశ ప్రిమ్మరి జాతులకు విశేషసవలాలను కేటాయించి కుటీర పరిశ్రమలకు ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేసినందుకు అభినందిస్తూ తీర్మానించారు.

జనాభా నమూనరించి నాలుగు పంచాయతీలను ప్రభుత్వం కేటాయించాలని, ఉద్యోగాలకు రిజర్వేషన్ వర్తింపజేయాలని కోరుతూ తీర్మానించారు.

## వచ్చేనెల 25 వ తేదీ విడుదల...

### పరిమార్జుత మేదో జరుగనున్నట్లు శ్రీ మెహర్ బాబా సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, ఫిబ్రవరి 21 — మెహర్ బాబా 74 వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక మెహరి మండలి ఆధ్వర్యాన పట్టణంలో గత నెల రోజులుగా ప్రతిరోజు జరుగుతున్న పూజాది కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

ఈ నెల తొమ్మిదవ తేదీన శ్రీ మెహర్ బాబా టెలిగ్రాం ద్వారా సందేశమిస్తూ, "మార్చినెల 25 వ తేదీ విడుదల ఇంతకు ముందు ఎక్కడనంటిభయంతో ఒకసమాంతర పరిమార్జుత జరిగితీరుతుంది. కనుక నాప్రేమికులెల్లరు తా 74 వ జన్మదినోత్సవం వరకు ఆనందాన్ని పొందండి రుగాక!" అని తెలియచేశారు.

మెహరీ మండలివారు ఈ సందేశాన్ని ప్రజలకు కరపత్రాలద్వారా తెలియచేశారు.

## తెనాలి

తెనాలి, ఫిబ్రవరి 21 — స్థానికొండిన్య దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యాన మెహర్ దినోత్సవం మెహర్ బాబా 74 వ జన్మదినోత్సవాన్ని 17వ తేదీన బి.సి.ఎం. ఎ. హాలులో జరిపారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టరు ఎన్. జనార్దన రావు మూర్తి అడయార్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఆదివారి పబ్లిక్ జస్టిస్ శ్రీ టి. పురుషోత్తమరెడ్డి దివ్యజ్ఞాన సందేశాన్ని వివరించారు. బల్లా పృథ్వీరాయ కళాశాలకు శ్రీ ఎం. అప్పల నాయుడు మెహరి బాబా జీవిత చరిత్రను, విశేషాలను వివరించారు. ఎ. ఎస్. అర్, కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇందిరా లక్ష్మీ నరసరావు మెహరి బాబా ఆదేశాన్ని తెలియచేశారు.

## గుడివాడ

గుడివాడ, ఫిబ్రవరి 21 — మెహర్ బాబా జన్మదినోత్సవం ఇక్కడ మొన్న డాక్టరు కొత్తపూరి సీతారామయ్య భవనంలో జరిగినది. ఉత్సవాలకు సాహిత్య జనరంజకుడు లక్ష్మీపతి శ్రీ జి. వీరరాఘవస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ అలపాటి రామారావు బృందం మెహర్ సంకీర్తనం చేశారు. శ్రీ నాగేశ్వర్మ కార్యక్రమం ఉత్కృష్టతమ చేస్తారు.


భారత దేశములో ఎక్కువగా ప్రజాదరణ పొందిన డిప్కో పంపింగ్ సెట్




పిస్టర్బ్యూటర్లు: (1) రిలయన్స్ ఇంజనీరింగ్ హౌస్, 15-5-18, అపోలో గండ్, హైదరాబాద్-12. (2) యన్. వి. ఆర్. సన్స్, పేర్ల వారి వీధి విజయనగరం.


## ఆకాశవాణి

### శుక్రవారం, ఫిబ్రవరి 23

#### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 సూక్తి ముక్తావళి 6.50 బతుకు దరువు. 6.55 విరామ సంగీతం. 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీ మార్గం. 7.40 అల్లం కోటేశ్వరరావు 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 పనిపాటలు, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 పద్యపఠనం. 6.30 చిత్రతరంగిణి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటపేరు, 7.45 క్రాంతివీణ 8.00 సాహిత్యసంధిని, 8.30 అల్లంలో కోటేశ్వరరావు 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 ఢిల్లీ నుంచి రిలే, 9.30 సంగీతకచేరి 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

#### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం. 7.40 విరామసంగీతం. 7.45 సూక్తిముక్తావళి. 7.50 బతుకుదరువు. 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 పనిపాటలు. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట 7.35 పరిచయ చిత్రం 8.00 సాహిత్యసంధిని, 8.30 చిత్రసీమ 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీ నుంచి రిలే, 9.30 ఎన్. ఏ. నాకపాండే గాత్రం 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

#### హైదరాబాద్-బి

353 మీ (1000 కిలోసై)

మ॥ 2.00 డి. ఆర్. పార్వతీకర్. 2.10 ఉర్దులో వార్తలు, 2.20 సుగం సంగీత్, 2.30 శాస్త్రీయ సంగీత్ 3.00 తమాషా. 3.15 ఉర్దులో వార్తలు 3.30 ఉర్దులో కార్యక్రమం. 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

#### మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం. 6.30 వెటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలో వార్తలు. 7.15 తమిళంలో వార్తలు 7.30 గాంధీఅంజలి. 7.55 విరామసంగీతం 8.45 చిత్రగానం 9.45 వాద్యసంగీతం; వయోలిన్ మ॥ 10.30 మధురగీతం 12.00 కార్మికుల కార్యక్రమం. 1.00 స్త్రీల కార్యక్రమం 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. సా॥ 5.30 సంగీతపాఠం. 6.00 విరామ సంగీతం. 6.15 వెటి కార్యక్రమ వివరణ. 6.30 వాద్యసంగీతం. 7.30 వ్యవసాయదారులకు. 8.00 నాటిక. 8.30 ఈ మాసపుపాట. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 గీతమాలిక 11.00 జనగణమన, ప్రసార సమాప్తి.

#### మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని. 7.00 తెలుగులో వార్తలు 7.15 అంజలి గీతం. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.30 పద్యపఠనం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి 7.30 చిత్రగానం 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.15 ఢిల్లీ నుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.




ఫాన్సీ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్క

హార్కోలిన్

దోమతెరగుడ్డ బట్ట

డబుల్ యారన్‌లో నేసినది, గుండ్రని, సరిసమానమైన గడులు కలది, బలమైనది, బాగా మన్నేది.

Marketed by:
FANCY CORPORATION LTD.,
16, APOLLO STREET, BOMBAY-1.

స్టాకిస్టు: పి. మంచయ్య, విజయవాడ.

RB/FC/193

# క్రీడాభిరామం

## కాకినాడలో టెన్నిస్ పోటీలు

### పురుషుల సింగిల్స్‌లో నరసయ్యపై టి. శివరావు విజయం

("ఆంధ్రజ్యోతి" వరిపిది)

కాకినాడ, ఫిబ్రవరి 21— ఇక్కడ మొన్న ప్రారంభమైన స్కార్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్ పురుషుల సింగిల్స్‌లో టి. శివరావు 6.2 6.3 స్కోరుతో ఆర్. ఎల్. నరసయ్యను ఓడించాడు. హనన్ అలాబాన్ 6.3. 6.4 స్కోరుతో కె. సూర్య నారాయణరెడ్డిని ఓడించాడు. ప్రసాద్ 6.3, 6.3 తో కాత్రిని ఓడించగా, జె. విశ్వేశ్వర రావు అప్పారావుపై 6.2, 6.1 తో గెలుపొందాడు.

ఆర్. దత్తం 6.4 6.0 తో కె. డి. పాల్‌ను ఓడించగా, పంతో పీరుమూర్ 6.1, 6.0 తో సుబ్బారావును ఓడించాడు. ఎ. రామచంద్రరావు 6.3, 8.6 తో వి. సత్యనారాయణపై గెలుపొందాడు. కె. పి. దూబే 6.4, 6.2 తో వి. ఎల్. బోయియాజులను ఓడించాడు.

అరి 6.0, 6.1 తో ఎం. నరసింహాన్ను ఓడించాడు. రమణతి 7.5, 6.1 తో శ్రీధరరావును ఓడించగా కె. విశ్వేశ్వరం ఓడించాడు. మల్లి జాను 6.2. 6.1తో ఓడించాడు.

ఆశోక్‌కుమార్, కె. కృష్ణరావును 4.6 6.0. 6.1తో మనాయాసంగా ఓడించాడు.

కాకినాడకు చెందిన పీక్ మందిరరావు 3.6 10.8. 6.1 తో పి. వి. రమణరావు చేతిలో ఓడిపోయాడు. జి. వి. ఎస్. వర్మ 6.2, 6.2 తో పి. హరి గోపాల్‌ను ఓడించగా ఎస్. శ్రీనివాసరావు 6.1, 6.4 తో చిట్టిబాబును ఓడించాడు.

డబుల్స్‌లో శ్రీధరరావు, శ్రీనివాసరావులు 6.3. 6 4 స్కోరుతో నరసయ్య, మోహన్ రెడ్డిలను ఓడించారు.

## గుడివాడ జట్టుపై గుంటూరు కోర్ట్స్ విజయం

### గుంటూరు క్రికెట్ టోర్నమెంట్ ఫలితాలు

గుంటూరు, ఫిబ్రవరి 21— ఇక్కడ మొన్న జరిగిన గుంటూరు క్రికెటింగ్ క్లబ్ క్రికెట్ టోర్నమెంట్‌లో గుడివాడ క్రికెట్ క్లబ్ పాల్గొనిన నాలుగు క్రికెట్ మ్యాచులలో గుంటూరు కోర్ట్స్ జట్టు టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్ లోనికి చేరుకున్నది.

కోర్ట్స్ జట్టులో శ్రీ ఎమ్. వి. ఎస్. నరసింహారావు ఇత్సహాంగా బాగా చేశారు. గుడివాడ జట్టుకు నాగరాజ్ 24 పరుగులు సాధించి పెట్టారు. కోర్ట్స్ జట్టులో వి. ఎమ్. వి. ఎస్. ఎస్. రావు మోహన్ ప్రసాద్, భాస్కర రెడ్డిలు చురుకుగా ఆడారు

స్కోరు: గుడివాడ క్రికెట్ క్లబ్ 81 (నాగరాజ్ 24 కె. ఆర్. మోహనరావు 18 ఎం. వి. ఎస్. నరసింహారావు, మోహన్ ప్రసాద్ రెండు వికెట్లకు 8, భాస్కర రెడ్డి రెండు వికెట్లకు 17.)

గుంటూరు కోర్ట్స్ 4 వికెట్లకు 85 పరుగులను దీకేర్ మోహన్ ప్రసాద్ 32, భాస్కర రెడ్డి 24 జాగన్నాథ్ 22, నాగరాజ్ రెండు వికెట్లకు 21.)

## రాజమండ్రిలో రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్స్

### రుమేనియా ఆటగాడు బయాన్ టిరియాక్‌కు పురుషుల సింగిల్స్ పతకం

రాజమండ్రి, ఫిబ్రవరి 21— ఇక్కడ మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్ షిప్స్‌లో రుమేనియన్ ఆటగాడు బయాన్ టిరియాక్, 7.5, 6.4 స్కోరుతో క్యామినోత్రాను ఓడించి పురుషుల సింగిల్స్ పతకాన్ని కైవసం చేసుకొన్నాడు.

మొదటి సెట్‌లో 1.5 తో టిరియాక్ వెనుకబడ్డాడు. అయితే తరువాత పుంజుకుని వరుసగా ఆరు గేముల్లో గెలుపొంది 7.5 స్కోరుతో క్యామినోత్రను ఓడించాడు.

రెండవ సెట్‌లో కూడా రుమేనియన్ ఆటగాడు 6.4 స్కోరుతో గెలుపొందాడు.

జూనియర్స్ సింగిల్స్‌లో సురేష్‌ను 1.6 3.6 స్కోరుతో ఓడించిన వెంకటేష్ పతకాన్ని గెలుచుకున్నాడు.

సబ్ జూనియర్ సింగిల్స్ పతకాన్ని సురేష్ గెలుచుకున్నాడు. సురేష్ 1.6. 7.5, 6.2 స్కోరుతో ప్రకాష్‌ను ఓడించాడు.

వెటరన్స్ సింగిల్స్ పతకాన్ని జి. వీర భద్రరావు కైవసం చేసుకున్నారు.

పురుషుల డబుల్స్ సెమీ ఫైనల్స్‌లో ప్రేమజిత్ లాల్ ముఖర్జీలు 0.6 7.5, 8.6 స్కోరుతో బలరాం, ప్రోతీలను ఓడించగా, టిరియాక్, నాసేసీలు 6.6, 6.3 స్కోరుతో ఎస్. ఎన్. మిశ్రా, నరేంద్ర సింగ్‌లను ఓడించారు.

ఇండియా డేవిస్ కప్ ఆటగాడు ప్రేమ్ జిత్ లాల్ మొన్న పురుషుల సింగిల్స్ సెమి ఫైనల్‌లో క్యామినోత్రా చేతిలో 12.10. 7.5 స్కోరుతో హోరాహోరీగా పోరాడి ఓటమి పొందడం జరిగింది.

### పురుషుల డబుల్స్ ఫైనల్

మిన్న నాయంత్రం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్‌లో రుమేనియన్ జంట బయాన్ టిరియాక్, నాసేసీలు, ఇండియన్ డేవిస్ కప్ ఆటగాళ్ళ జంట ప్రేమజిత్ లాల్ జైదీప్ ముర్జీలు పాల్గొన్నారు.

నాలుగవ సెట్‌లో వుండగా వెలుతురు సరిగా లేనందున ఆ ఆటను కలిపివేశారు. మొదటి రెండు సెట్లలోను రుమేనియన్ జంట గెలుపొందగా. మూడవ సెట్‌లో ఇండియా జంట గెలుపొందినది.

ఫలితంగా బహుమతిని ఈ రెండు జట్టులకు పంచడం జరిగింది.

వెటరన్ డబుల్స్ ఫైనల్‌లో జె. వీరభద్రరావు, వి. కృష్ణ మొన్నటి 6.1 3.6, 6.2 స్కోరుతో ఎ. మన్మథరావు, జె. వి. రాయుడయ్యలను ఓడించారు.

జూనియర్ డబుల్స్ ఫైనల్‌లో వెంకటేష్ రాజేంద్రనాథ్ మిశ్రాలు 6.2. 0.1 స్కోరుతో సంతోష్ జయంత్‌లను ఓడించారు.

బాలురకు చెందిన డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కె. కొండయ్య వందనసమర్పణ చేశారు.

# ఫుడ్ కార్పొరేషన్ ద్వారా మొక్కజొన్న ఎగుమతి

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు అసెంబ్లీలో ఆహారమంత్రి వి.బి.రాజు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వరిపిది) హైదరాబాద్, ఫిబ్రవరి 21—

ఫుడ్ కార్పొరేషన్ ద్వారా మొక్కజొన్నను ఎగుమతి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆహార మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ కాళ రామనాథం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, గత సంవత్సరం ఎగుమతులపై గుత్తాధిపత్యం సంపాదించిన వహాకార సంస్థలు పెద్దఎత్తున లాభాలు పొందినవని, అందువల్ల రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేసినందుకు, ఆ రైతులకు బోనస్ చెల్లించాలని వారిని కోరడం జరిగిందని మంత్రి శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

## భాషా తిర్మానం

### కేంద్రం సవరించాలని ప్రతిపక్షాల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" వరిపిది)

హైదరాబాద్, ఫిబ్రవరి 21— రాష్ట్ర కౌన్సిలులో ప్రతిపక్ష నాయకుల సమావేశం జరిగింది.

ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన భాషా తీర్మానం దృష్ట్యా హిందీయేతర ప్రాంతాల ప్రజలపై వివరీతమైన భారం మోపడం జరిగిందని ఈ సమావేశం అభిప్రాయ పడింది.

తీర్మానాన్ని సమగ్రంగా సవరిస్తూ దానిని తొలగించాలని కోరడం జరిగింది.

సమావేశానికి శ్రీసి. వి. కె. రావు, శ్రీ జి. లక్ష్మన్న, శ్రీ ఎ. మాధవరావు, శ్రీ వాకాటి లాల్, శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు, శ్రీ కాళ రామనాథం, శ్రీ వి. పి. రామచారి, డి. కొండయ్యచౌదరి, శ్రీ డి. గోవిందరాజులు హాజరయ్యారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా సమావేశానికి హాజరయ్యారు.

మద్రాసు శాసనమండలిలో ఆహార మంత్రి శ్రీ మరి అళగన్ ఫిబ్రవరి 20 వ తేదీన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, నియ్యాన్నివడి రూపాయిచొప్పున అమ్మింది నందున క్రిందటి డిసెంబర్‌నాటికి ఎగుమతి 241 లక్షల రూపాయలకు పైగా వచ్చిందని ఇవ్వబడినదన్నట్టు తెలియజేశారు.

ఇన్ స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్బూరి పరిదాన్ విజేతలకు బహుమతులను పంచిపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ వైస్-ప్రెసిడెంట్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు, అధ్యక్షత వహించారు. కాస్మోపాలిటన్ క్లబ్ కార్యదర్శి శ్రీ వి. వి. శర్మ నివేదిక సమర్పించారు.

క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ వి. భాస్కరరాజు స్వాగతం చెప్పారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. కొండయ్య వందనసమర్పణ చేశారు.

## విపణివీధి

విజయవాడ, ఫిబ్రవరి 21—

### బులియన్ మార్కెట్

| | |
|---|---|
| వెండి 1 కిలోగ్రాము | 498.00 |
| " 10 గ్రాములు | 5.10 |

### కొబ్బరికాయలు [1000]

| | |
|---|---|
| విజయవాడలో | 520.00 |
| పాలకొల్లులో | 510.00 |
| అమలాపురంలో | 490.00 |

### ధాన్యము (కొత్తవి)

| | |
|---|---|
| అక్కుమ్ము | 34.50 |
| వెంబిడ్లు | 41.25 |

### బియ్యం (కొత్తవి)

| | |
|---|---|
| అక్కుమ్ము | 72.60 |
| వెంబిడ్లు | 88.42 |

### మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, ఫిబ్రవరి 21—

| | |
|---|---|
| వేరుశనగ నూనె | 240.00 |
| వేరుశనగ పిండి | 37.50 |
| వేరుశనగవవ్వు | 91.00 |
| ఆముదపు నూనె | 270.00 |

# ఆంధ్ర రాజధానిలో రేషనింగ్ రద్దుకు యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 21—

రాష్ట్రంలో ఈ సంవత్సరం పంటలు బాగా పండినప్పుడు హైదరాబాద్ నగరంలో రేషనింగ్‌ను రద్దుచేసే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలియచ్చింది.

నగరంలో ఒక ఏడాది పైనుంచి చట్టబద్ధమైన రేషనింగ్ అమలులో వున్నది. అదే ప్రజలకు కంట్రోల్ ధరలమీద పరిమితంగా బియ్యం లభించడానికి సహాయకారి అయింది. ముఖ్యంగా ముతక బియ్యాన్ని వాడే అల్పాదాయవర్గాలకి రేషనింగ్ వరప్రసాదమైంది.

కాగా, రేషనింగ్ అమలులో వున్నప్పటికీ సన్నబియ్యం కిలోగ్రాముకు 20 రూపాయల చొప్పున అధిక ధరకు ప్రయివేట్ వర్తకుల వద్ద పుష్కలంగా లభిస్తూ వచ్చాయి.

రాష్ట్రంలో పంటలు ఇబ్బడిముబ్బడిగా పండి, తిండిగింజల సప్లయి పరిస్థితి మంచిగా మెరుగుపడినట్టు ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

నగరంలో రేషనింగ్‌ను రద్దుచేసి, దాని మీద ఆధారపడ్డ దాదాపు అరవై వేలమంది ఉద్యోగులకు ఆదా చేయాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నది.

రేషనింగ్‌ను ఎత్తివేసినప్పటికీ ప్రభుత్వం పరిస్థితిని జాగరూకతతో గమనిస్తూనే వుంటుంది. ధరలు పెరగకుండా నివారించడానికి ముతక ధాన్యాలను విశేషంగా విల్వ చేయాలని కూడా ప్రభుత్వం సంకల్పించింది.

గోధుమను, పండుదారను, పప్పులను మరికొన్ని దుకాణాల ద్వారా కంట్రోల్ ధరలకు సప్లయి చేయాలని కూడా అనుకొంటున్నారు.

హైదరాబాద్‌లో రేషనింగ్ రద్దు విషయాన్ని వచ్చే నెలలో నిర్ణయాన్ని తీసుకొనగలరని భావిస్తున్నారు.


ఇదే "మా గైడ్"
దీని రచయిత
శ్రీ బి. శోభనాచలంగారు
ప్రచురణ:
శ్రీ గిరిజా వాణీ పబ్లిషర్సు,
విజయవాడ-1.
మీరు ఇదే మా
"శ్రీ గిరిజా గైడ్"
★
'శ్రీగిరిజా గైడ్సు'
3. 4. 5 తరగతులకు పెట్టింది పేరు! ప్రతి గైడునందు అన్ని సబ్జెక్టులు ఉంటాయి!!
వెల: రు 1-00 1-50 2-00
నేడే మీరో గైడ్ తీసుకోండి!


Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2 Editor: Narla Venkateswararao







మద్రాసులో 23-2-68 మొదలు శ్రీ పద్మనాభా టాకీసులో ప్రతి దినము 3 ఆటలు